



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 159 | ది. 26-8-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 159 | Date : 26-8-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |


## భారత ప్రజలు కేవలం స్వదేశీ వస్తువులను మాత్రమే కొనుగోలు చేయండి

### -దేశ ప్రజలకు ప్రధాని మోడీ సంచలన పిలుపు



**న్యూఢిల్లీ , ఆగష్టు 25 (వార్తాప్రభ) :** భారత ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి దేశ ప్రజలకు కీలక పిలుపును ఇచ్చారు. గతంలో స్వచ్ఛ భారత్, మేకిన్ ఇండియా, కరోనా సమయంలో దేశ పౌరులకు ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు విజయవంతం అయిన విషయం తెలిసిందే. తాజాగా ఇతర దేశాలు భారత్ పై పెద్ద ఎత్తున ట్యాక్సులు వేస్తుండటంతో.. భారత ప్రజలు కేవలం స్వదేశీ వస్తువుల ను మాత్రమే కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు దేశంలోని ప్రతి పౌరుడు ఒక విదేశీ వస్తువును తన ఇంట్లోకి తీసుకెళ్లకుండదని సంకల్పం తీసుకోవాలని అన్నారు. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారులు సైతం తమ షాప్‌లలో కేవలం స్వదేశీ వస్తువులను మాత్రమే అమ్ముతామని బోర్డులు పెట్టాలని ప్రధాని మోడీ పిలుపు నిచ్చారు. అలాగే మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ మన దేశ బలమని, ఈ స్వదేశీ ఉద్యమం భారత దేశ భవిష్యత్తుకు భరోసానిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోడీ.. ఓ ప్రైవేట్ కార్యక్రమంలో మాట్లాడుతూ.. దేశ ప్రజలకు సందేశాన్ని పంపారు.

### 15 రోజుల్లో కోదండరామ్‌కు మళ్లీ ఎమ్మెల్సీ

## సీఎం రేవంత్ సంచలన ప్రకటన



**హైదరాబాద్,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులేనన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి సైతం ఈ యూనివర్సిటీ విద్యార్థినేనని పేర్కొన్నారు. తెలంగాణ నలుమూలల్లో ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే అని తెలిపారు. చదువుతోపాటు పోరాటాన్ని సైతం నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని అభివర్ణించారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీనే అని వివరించారు.మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారి ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి.. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీకి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు భవనాలను ప్రారంభించారు. అలాగే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

## మహిళల సహకారంతో స్త్రీ శక్తి గ్రాండ్ సక్సెస్

- ఉచిత బస్సులకు త్వరలో లైవ్ ట్రాకింగ్
- స్త్రీ శక్తి బస్సులకు రెండు వైపులా బోర్డులు పెట్టండి
- ఆర్టీసీపై సమీక్షలో సీఎం చంద్రబాబు




**అమరావతి, ఆగష్టు 25 (వార్తాప్రభ) :** మహిళల సహకారంతో స్త్రీ శక్తి పథకం గ్రాండ్ సక్సెస్ అయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఆర్టీసీపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. స్త్రీ శక్తి పథకం అమలు ఎలా జరుగుతుందని ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆక్యుపెన్సీ రేషియో ఎంత మేర పెరిగిందని ఆరా తీశారు. స్త్రీ శక్తి బస్సుల్లో సీట్ల కోసం పోటీ పడే క్రమంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా..? అని ముఖ్యమంత్రి అడిగారు. స్త్రీ శక్తి పథకం అమలు చేసినప్పటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో పెరిగిందని అధికారులు చెప్పారు. గతంలో ఆక్యుపెన్సీ రేషియో 68 నుంచి 70 శాతంగా ఉండేదని.. ఇప్పుడు 60 డిపోల పరిధిలో తిరిగే బస్సుల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియో వస్తోందని.. అలాగే 13 జిల్లాల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియోతో బస్సులు తిరుగుతున్నాయని అధికారులు వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సందర్భంగా సీట్ల కోసం ఇబ్బందులు.. గందరగోళం వంటి సంఘటనలు తలెత్తడం లేదని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. అంతే కాకుండా.. ఉచిత బస్సు వెసులుబాటును మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని... అవసరమైన మేరకే ప్రయాణాలు చేస్తున్నారని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.."ఏపీ మహిళల్లో చైతన్యం ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం ఎలాంటి పథకాలను తెచ్చినా.. వాటిని సద్వినియోగం చేస్తారు. ప్రభుత్వం అందించే పథకాలను అందిపుచ్చుకుని అభివృద్ధి చెందుతారు. అందుకే తాను ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పటి నుంచి మహిళలకు ప్రత్యేక పథకాలు ఇవ్వడానికి ఆసక్తి చూపిస్తా. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంభన కల్పిస్తే.. ఇప్పుడు స్త్రీ శక్తి ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాం. ఒకప్పుడు బాలికా విద్యను ప్రోత్సహించేందుకు సైకిళ్లు ఇచ్చాం. ఇప్పుడు విద్యార్థినులు, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కానుకగా ఇచ్చాం. దీని వల్ల బస్ పాసుల కోసం క్యూ లైన్లల్లో నిల్చొనే శ్రమ తప్పింది. ఆర్టీసీ బస్సుల్లో వెళ్తే భద్రత కూడా ఉంటుంది." అని సీఎం చెప్పారు.

**సహకరిస్తోన్న మహిళలకు ధన్యవాదాలు..** "స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు చాలా చక్కగా ఉపయోగించుకుంటున్నారు. అవసరం ఉంటేనే బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. అనవసర ప్రయాణాలు పెట్టుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా భారమైనా సరే.. మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి... వారికి చేయూత అందివ్వడానికే స్త్రీ శక్తి పథకం ప్రారంభిస్తున్నామని మహిళలకు చెప్పాను. ఆ మేరకు మహిళలు కూడా సహకరిస్తున్నారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని... దానికి అనుగుణంగా వ్యవహరిస్తున్న మహిళలకు ధన్యవాదాలు. ఇప్పటి వరకు సహకరించిన విధంగానే మహిళలు భవిష్యత్తులోనూ సహకరించాలని కోరుతున్నాను. ఆర్టీసీ సిబ్బందికి ప్రయాణికులు సహకరించాలి. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు.. అభివృద్ధి కార్యక్రమాలకు ఇదే విధమైన సహకారం లభిస్తే.. మరింత ఉత్సాహంగా పని చేస్తాం. మరింత మేలు ప్రజలకు, మహిళలకు చేకూర్చగలం." అని చంద్రబాబు వివరించారు.

**బోర్డులు పెట్టండి... లైవ్ ట్రాకింగ్ అమల్లోకి తీసుకురండి...** "స్త్రీ శక్తి పథకం కింద నడిపే బస్సులకు వెనుకా... ముందు భాగాన బోర్డులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తంగా 8,458 స్త్రీ శక్తి బస్సులకు బోర్డులు పెట్టాలని చెప్పారు. సీట్లకోసం పోటీ పడితే.. ఆర్టీసీ సిబ్బంది సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. ఇప్పటి వరకు ప్రయాణికులతో ఆర్టీసీ సిబ్బందికి ఎలాంటి ఘర్షణ వాతావరణం తలెత్తలేదని ఆర్టీసీ ఎండీ తెలిపారు. మహిళా ప్రయాణికుల సంఖ్య ఎంత మేరకు పెరిగిందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. పథకం ప్రారంభానికి ముందు 40 శాతం మహిళలు ప్రయాణిస్తే.. 60 శాతం మంది పురుషులు ప్రయాణించే వారని.. ఇప్పుడు 65 శాతం మేర మహిళలు ప్రయాణిస్తుంటే.. 35 శాతం మేర పురుషులు ప్రయాణిస్తున్నారని అధికారులు వివరించారు. అలాగే స్త్రీ బస్సుల లైవ్ ట్రాకింగ్ విధానం ఎప్పటి నుంచి అమల్లోకి తెస్తున్నారని ముఖ్యమంత్రి ఆరా తీశారు. రెండు, మూడు రోజుల్లో గుంటూరు డిపోలో స్త్రీ శక్తి బస్సుల లైవ్ ట్రాకింగ్ విధానాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపడతామని... ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి బస్సులకు లైవ్ ట్రాకింగ్ విధానాన్ని ప్రవేశపెడతామని అధికారులు చెప్పారు. లైవ్ ట్రాకింగ్ విధానం అమల్లోకి వస్తే.. బస్సుల వేళలు తెలుసుకుని.. ఆ మేరకు తమ ప్రయాణ సమయాలను మహిళలు ఫిక్స్ చేసుకుంటారని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమీక్ష సందర్భంగా ఆర్టిక్యులేటెడ్ ఈ - బస్సులపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ తరహా బస్సులు ప్రస్తుతమున్న సాధారణ బస్సులకు... మెట్రో రైలుకు మధ్య మిడిల్ లెవెల్ ట్రాన్స్ పోర్టు వ్యవస్థగా ఉంటాయని అధికారులు వివరించారు.

# ప్రధాని జైలుకెళ్లినా.. రాజీనామా చేయాల్సిందే..

## -రాజ్యాంగ సవరణపై విపక్షాలకు అమిత్ షా కౌంటర్



**న్యూఢిల్లీ ,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి అయినా.. ప్రధానమంత్రి అయినా జైలు నుంచే పరిపాలన చేయడం మంచి విషయమేనా? అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశ్నించారు.మన ప్రజాస్వామ్యానికి అది మర్యాదపూర్వకంగా ఉంటుందా? అంటూ విపక్షాలపై మండిపడ్డారు. ప్రముఖ జాతీయ మీడియా సంస్థ 'ఏఎన్ఐ'కి అమిత్ షా ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈసందర్భంగా 130వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. మాజీ ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా అంశం పైనా స్పందించారు."విపక్షాలు ఇప్పటికీ కూడా జైలుకు వెళ్తే సులభంగా ప్రభుత్వాలు ఏర్పాటుచేయగలమని అనుకుంటున్నారు. వారు జైలునే సీఎం, పీఎం అధికారిక నివాసాలుగా మార్చేస్తారు. అప్పుడు డీజీపీ, చీఫ్ సెక్రటరీ, కేబినెట్ సెక్రటరీ వంటి ఉన్నతాధికారులు జైలు నుంచే ఆదేశాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి సిద్ధాంతాలను నేను, మా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. జైలు నుంచే ప్రభుత్వాలను నడిపే పరిస్థితి మన దేశంలో రాకూడదు" అని అమిత్ షా అన్నారు. "ప్రధాని గానీ, ముఖ్యమంత్రి గానీ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఏ నేత అయినా సరే.. ఏదైనా కేసులో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ పొందాలి. లేదంటే తమతమ పదవులకు రాజీనామా చేయాలి. అలా చేయకపోతే.. చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను తీసుకొస్తున్నాం. చట్టమేదైనా ప్రభుత్వం, ప్రతిపక్షానికి ఒకేలా అమలవుతుంది. ఈ నిబంధన ప్రధాని పదవికి కూడా వర్తించేలా స్వయంగా నరేంద్రమోదీనే దీన్ని సవరణలో చేర్చారు. ఆయనకు కూడా ఇది వర్తిస్తుంది. ప్రధాని జైలుకెళ్తే ఆయనైనా రాజీనామా చేయాల్సిందే. ఎన్నికైన ప్రభుత్వం రాజ్యాంగ సవరణను తీసుకొస్తే దానిపై అభ్యంతరాలు లేవనెత్తే హక్కు అందరికీ ఉంటుంది. అంతేగానీ, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కూడా అవకాశం లేకుండా ఆందోళనలు చేస్తే ఎలా?" అని ప్రతిపక్షాలపై హోంమంత్రి మండిపడ్డారు. ఈ బిల్లు కచ్చితంగా పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

**నైతికత గురించి నాకు చెప్పొద్దు..** 130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై విపక్షాల ఆరోపణలను అమిత్ షా తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా 2013 నాటి ఉదంతాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై ధ్వజమెత్తారు. "రాజ్యాంగ సవరణ బిల్లులో నైతికత లేదని విపక్షాలు అంటున్నాయి. నాడు లాలూ యాదవ్‌ను కాపాడేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ పత్రాలను రాహుల్ గాంధీ చింపేశారు. ఆ రోజే ఆయన నైతికతతో వ్యవహరిస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఈ రాజ్యాంగ సవరణపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోంది. వరుస వైఫల్యాలతో ఆ పార్టీ ఆలోచనావిధానం మందగించి ఉంటుంది" అని కేంద్రమంత్రి ఎద్దేవా చేశారు.

**ధన్‌ఖడ్ రాజీనామా.. ఎక్కువగా లాగొద్దు..** ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా అంశాన్నీ ఆయన ప్రస్తావించారు. "ధన్‌ఖడ్‌జీ రాజ్యాంగ పదవిలో కొనసాగారు. ఆయన పదవీకాలంలో ఎన్నో మంచి పనులు చేశారు. వ్యక్తిగత అనారోగ్య సమస్యల కారణంగా ఇప్పుడు రాజీనామా చేశారు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదు" అని అమిత్ షా స్పష్టం చేశారు. త్వరలో జరగబోయే ఉపరాష్ట్రపతి ఎన్నిక గురించి ప్రస్తావిస్తూ.. "రాష్ట్రపతిని తూర్పు భారతం నుంచి ఎన్నుకున్నాం. ఇప్పుడు ఉపరాష్ట్రపతి దక్షిణాది నుంచి ఉండాలని అనుకున్నాం. దీనికి, తమిళనాడు ఎన్నికలకు ఎలాంటి సంబంధం లేదు" అని తెలిపారు.

## మంత్రి లోకేశ్ చొరవ.. ఏపీలో వినాయక మండపాలకు ఉచిత్ విద్యుత్

**అమరావతి,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. వినాయక చవితి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో పందిళ్లకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు నిర్వాహకులు మంత్రి నారా లోకేశ్‌ను కోరారు. దీనిపై స్పందించిన మంత్రి.. సీఎం చంద్రబాబు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 వేల గణేశ్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ. 25 కోట్ల ఖర్చును ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని కోట్లాది గణేశ్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేశ్ చేసిన వినతిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ప్రత్యేక జీవో విడుదలకు ఆదేశాలు జారీ చేశారు.

# చేనేతకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు



**విజయవాడ,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** చేతి కళగా తయారైన చేనేత, హస్తకళలకు ప్రపంచ వ్యాప్తంగా మరింత గుర్తింపు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని చేనేత, హస్తకళల అభివృద్ధికి సలహాదారు సుచిత్ర ఎల్ల తెలిపారు. "గాంధీ బునకర్ మేళా"ను (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన %-% 2025) ను విజయవాడ శేష సాయి కళ్యాణ వేదికలో సోమవారం చేనేత, జౌళి శాఖ కమిషనర్ జి. రేఖా రాణి తో కలసి సుచిత్ర ఎల్ల జ్యోతిప్రజ్వల నతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చేనేత వస్త్ర ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ ప్రాంతాలకు చెందిన స్టాల్స్ ను ఆసక్తిగా పరిశీలించారు. అంతేకాకుండా ఒక్కో చీర తయారీకు ఎన్ని రోజులు పడుతుంది, ఎంత మంది చీర తయారీలో పాల్గొంటారు అని స్టాల్స్ నిర్వాకులను అడిగి తెలుసుకున్నారు. సుచిత్ర ఎల్ల మాట్లాడుతూ చేనేత, హస్తకళల జాతీయ, అంతర్జాతీయంగా మార్కెట్ కు బాధ్యత తీసుకుని పనిచేస్తామన్నారు. మన వస్తువులకు బ్రాండింగ్ ఎలా పెంచాలి, వాటికి ఇంకా ఆదరణ ఎలా తీసుకు రావాలి అనే విషయా లపై దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. మన కళలను, ఆర్టిజన్స్ ను, హ్యాండీ క్రాఫ్ట్స్ ను ఆదరించటం మనందరి బాధ్యత అన్నారు. మన కుటుంబాలు చేనేతను ఆదరించేలా చేయాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. వన్ డిస్ట్రిక్ వన్ ప్రొడక్ట్ క్రింద దేశంలో 30 అవార్డ్స్ లో మనకు 10 అవార్డులు రావడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఇందులో బాపట్ల జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు, రాష్ట్రంలో 9 జిల్లా స్థాయి అవార్డులు వచ్చాయన్నారు. చేనేత, జౌళి శాఖ కమిషనర్ జి. రేఖా రాణి మాట్లాడుతూ చేనేత ఉత్పత్తుల విక్రయాలను ప్రోత్సహించడానికి ఇలాంటి ఎగ్జిబిషన్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. నేతన్నలకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి జీఎస్టీ రీయింబర్స్ మెంట్ కోసం ప్రతిపాదన లు పంపించడం జరిగింద న్నారు. చేనేత కార్మికుల కు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించి దేశములోని ప్రముఖ చేనేత ఉత్పత్తు లను ఒకే వేదికపై తీసుకువచ్చి వినియోగ దారులకు అందుబాటు లో ఉండేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో 8 వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, చేనేత, జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ మురళీకృష్ణ, జాయింట్ డైరెక్టర్ రాజారావు, డిప్యూటీ డైరెక్టర్ బి. నాగేశ్వరరావు, ఏడీలు హరికృష్ణ, వనజ తదితరులు పాల్గొన్నారు. "గాంధీ బునకర్ మేళా"ను (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన -2025) ప్రదర్శనలో దేశం మొత్తం మీద వివిధ రాష్ట్రాల నుంచి 100 స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రదర్శనలో బీహార్, ఛత్తీస్గఢ్, హర్యానా, జమ్మూ %డ% కాశ్మీర్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, వెస్ట్ బెంగాల్, ఝూర?ండ్, గుజరాత్, ఢిల్లీ, హ్యాండీక్రాఫ్ట్స్ విభాగం లో 5, ఆంధ్ర రాష్ట్రం నుండి 45 చేనేత సంఘాలు పాల్గొనను న్నాయి. ఈ వస్త్ర ప్రదర్శనలో అన్నిరకాల చేనేత ఉత్పత్తులు ఉత్పత్తి ధరలకే అందుబాటులో విక్రయిస్తున్నారు. కాటన్/సిల్క్ చీరలు, డ్రస్ మెటీరియల్స్, బెడ్‌షీట్లు, కలంకారి, జంథాని, కార్పెట్స్ వంటి విస్తృత శ్రేణి ఉత్పత్తులు ఈ మేళాలో ప్రదర్శన, అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి. విజయవాడ, పరిసర ప్రాంత ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి, చేనేత కార్మికులను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది.

# విద్య ద్వారానే ప్రపంచంతో పోటీ పడగలం

- రాబోయే 50 ఏళ్ళను దృష్టిలో పెట్టుకొని విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** విద్యతోనే సమాజం అభివృద్ధి చెందు తుంది, రాష్ట్రాలు దాటి ప్రపంచంతో పోటీ పడాల ంటే కేవలం విద్య ద్వారానే సాధ్యమవుతుంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క మల్లు అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ లో ఓ ప్రైవేట్ సంస్థ విద్యారంగంపై రూపొందించిన కాఫీ టేబుల్ ఆవిష్కరణ అనంతరం ఆయన ప్రసంగించారు. సామాజిక మార్పు, వెనుకబాటు తనాన్ని రూపుమాపాలన్న, సమ సమాజ స్థాపనకు విద్య ఒక్కటే మార్గం అని డిప్యూటీ సీఎం తెలిపారు. మన పూర్వీకులు పండిట్ జవహర్లాల్ నెహ్రూ మొదలుకొని నేటి వరకు అనేకమంది ప్రధానులు, ముఖ్యమంత్రులు తీసుకువచ్చిన విద్యాసంస్థల మూలంగా ఈ దేశం వేగంగా అభివృద్ధి సాధించింది అన్నారు. ఐఐటి, యు జి సి ఆధ్వర్యంలో పలు యూనివర్సిటీల ఏర్పాటు మూలంగా మన తెలుగు వాళ్ళు ప్రముఖ కంపెనీలకు సీఈఓ ల స్థాయికి ఎదిగారని వివరించారు. వ్యక్తులు స్థాపించిన విద్యాసంస్థలు యూనివర్సిటీల స్థాయికి ఎదిగి అడ్వాన్సుడ్ టెక్నాలజీని బోధించే స్థాయికి చేరాయి అని తెలిపారు. మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా సిలబస్ మారితేనే ప్రయోజనం అని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ భావించి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం అన్నారు. పరిశ్రమలకు పనికొచ్చేలా సిలబస్ రూపొందించామని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన 100 ఐటిఐ లను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం, వివిధ పరిశ్రమల అధిపతులు సూచించిన సిలబస్ ను వాటిలో ప్రవేశపెట్టామని తెలిపారు. పేదలకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా 25ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లు పెట్టుబడితో అసెంబ్లీ నియోజకవర్గానికి కనీసం ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 104 యంగ్ ఇండియా పాఠశాలల నిర్మాణానికి జీవో జారీ చేశాం, పాఠాలు బోధించే సిబ్బంది కూడా అక్కడే ఉండేలా వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కోటి ఉమెన్స్ కాలేజీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి 500 కోట్లతో భవన నిర్మాణాలు చేపడుతున్నామని, ఉస్మానియా యూనివర్సిటీలో కావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామని, బీసీల నియామకం చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి గురైన విద్య, వైద్యంపై దృష్టి సారించాం అన్నారు. రాబోయే 50, వంద సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వంతోపాటు ప్రైవేటు సంస్థలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది, ప్రైవేటు విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

## బోనస్, అలవెన్స్ ఇవ్వాలి!!

**రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి**
**బిఆర్ఎస్ నాయకులు కన్నూరి సతీష్ కుమార్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 23 (వార్తాప్రభ ప్రతినిధి)**రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ కోసం బోనస్, అలవెన్స్ ఇవ్వాలి అని బిఆర్ఎస్ నాయకులు కన్నూరి సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం రామగుండం రైల్వే సి అండ్ డబ్ల్యు పాండు నాయక్ అనే అధికారికి వినతిపత్రం అందించి వీలైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి పత్రంలో డిమాండ్ చేసినట్లు వివరించారు. రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణకు యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, ఆసిఫ్, రజనీకాంత్, ప్రసాద్, అతిక్, శ్రావణ్, రాజు, సతీష్ పాల్గొన్నారు.

## రూప్లా నాయక్, చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**నిరుపేద విద్యార్థులకు బ్యాగుల పంపిణి చేసిన ఎస్సై రమణారెడ్డి**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, నిస్వార్థ సేవే ఏకైక లక్ష్యంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న రూప్లా నాయక్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సై రమణారెడ్డి అన్నారు. రూప్లా నాయక్ ఆధ్వర్యంలో చేతన ఫౌండేషన్ సహకారంతో లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల ఎంపీయుపిఎస్ పాఠశాల విద్యార్థులకు స్థానిక ఎస్సై రమణారెడ్డి చేతుల మీదుగా బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమణారెడ్డి మాట్లాడుతు రూప్లా నాయక్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడంతోపాటు సేవా భావాన్ని చాటాలన్న లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేస్తున్న రూప్లా నాయక్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు రషీద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్, గ్రామస్తులు మాధవరావు, కిషన్, వెంకన్న, బిక్కులాల్, శోభ, కవిత, విద్యార్థుల తల్లితండ్రులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో...**

## వైభవపేతంగా శ్రీ హేమ దుర్గా అమ్మవారి దేవాలయ 25వ వార్షికోత్సవాలు



**శేరిలింగంపల్లి,ఆగస్టు 25 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ ఆల్విన్ కాలనీ చౌరస్తా దగ్గరలో ఉన్న శ్రీ హేమ దుర్గ అమ్మవారి దేవస్థానం 25వ వార్షిక ఉత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి.టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారినీ ఆలయాన్ని పూలమాలతో,విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.బండి రమేష్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు హెూమాలు నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

***జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.***

**నారాయణపేట ఆగస్టు25 (వార్తాప్రభ)** బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ – జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో బాల్య వివాహాలకు సంబంధించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ , జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను , ట్రైనింగ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్ విడుదల చేశారు.బాలికలను రక్షిద్దాం-బాలికలను చదివిద్దాం అనే నినాదంతో బాలికా విద్యపై ప్రత్యేక శ్రద్ధ, లింగ సమానత్వం , బాల్య వివాహాల నిర్మూలనకు బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ , జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను , ట్రైనింగ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్ , మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు శ్రీలత, కరిష్మ, సాయి, నర్సింహులు, అనిత, నరసింహా, మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు!!

- సీసీ రోడ్లు ధ్వంసం చేస్తే కేసులు
- లౌడ్ స్పీకర్లతో ఇబ్బందులకు గురి చేయెుద్దు
- శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి
- మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలి
- సోషల్ మీడియా పుకార్లను ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దు
- గోదావరిఖని ఏసిపి మడత రమేష్








**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 25 (వార్తాప్రభ ప్రతినిధి)** ట్రాఫిక్ ఇబ్బంది కలిగించిన, సీసీ రోడ్లు ధ్వంసం చేసిన, లౌడ్ స్పీకర్లతో ఇబ్బందులకు గురి చేసిన కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ హెచ్చరికలు చేశారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో వినాయక నవరాత్రుల ఉత్సవాల కమిటీ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి నియమ నిబంధనలను ఇతరత్రా అంశాలను క్లుప్తంగా వివరించారు గోదావరిఖని ఏసిపి. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ.....గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతి యుత వాతావరణంలో ఎలాంటి అపశృతి జరుగకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఉత్సవాలు నిర్వహించుకోవాలని అన్నారు. జాతి, మతం భేదం లేకుండా అందరూ సోదర భావంతో మెలుగుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా వచ్చే పుకార్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దు అని కోరారు. ఎలాంటి ఇబ్బందికర సమస్యలు తలెత్తిన డయల్ 100 నంబరులో సంప్రదించాలని సూచించారు. ఈ శాంతి కమిటీ సమావేశంలో గోదావరిఖని 1టౌన్ ఎస్ హెచ్ ఓ ఇంద్రసేనారెడ్డి, 2 టౌన్ ఎస్ హెచ్ ఓ ప్రసాదరావు, రామగుండం సీఐ కుమార్, పలువురు ఎస్సైలు, కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యూనివర్సిటీలో ప్రవేశాలు!!

- దరాఖాస్తులకు చివరి తేదీ ఆగస్టు30
- అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
- కోఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 25 (వార్తాప్రభ ప్రతినిధి)**డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి యూజీ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు, బిఏ, బీకాం, బీఎస్సీ తదితర గ్రూపుల్లో ప్రథమ సంవత్సరం అడ్మిషన్ పొందడానికి ఈ నెల 30 చివరి తేదీ అని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ జి సుబ్బారావు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాల లెక్చరర్లు, ప్రిన్సిపల్ తో కలిసి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ మాట్లాడుతూ.....అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆగస్టు 30వ తేదీలోపు అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు చేసుకోవచ్చు. ఈ నోటిఫికేషన్ కింద బీఏ, బీకామ్, బీఎస్సీ వంటి కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు అని అన్నారు. ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ మీడియంలలో ప్రవేశాలు కల్పిస్తారని తెలిపారు. ఎలాంటి ఎంట్రన్స్ టెస్ట్ లేకుండా నేరుగా ప్రవేశాలు కల్పిస్తారనిఅన్నారు. అంబేద్కర్ యూనివర్సిటీలో ప్రవేశాలకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు వెబ్ సైట్ ద్వారా లేదా కళాశాలలో సంప్రదించవచ్చని తెలిపారు. చేసుకోవచ్చు. ఆయా కోర్సులకు సంబంధించిన అర్హతలు, ఫీజుల వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు అని అన్నారు.

## కౌజు పిట్టల పెంపకం యూనిట్, చేపల పెంపకం యూనిట్ మరియు కూరగాయల తోటను సందర్శించిన భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్

***కౌజు పిట్టల పెంపకం ద్వారా ఆదాయ మార్గాలను విస్తరించాలని సూచించిన కలెక్టర్***



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి మండలంలోని శేషగిరినగర్ గ్రామ పంచాయతీలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన దుర్గాంబిక గ్రామ సంఘంలోని అరుణోదయ గ్రామ సమాఖ్యలోని ప్రణజ కౌజు పిట్టల పెంపకం యూనిట్‌ను జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జితేష్ వి. పాటిల్ సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తొలిసారిగా కౌజు పిట్టల పెంపకం యూనిట్‌ను ప్రారంభించినందుకు మహిళా సంఘాలను అభినందించారు. ప్రతి మండలంలోని మహిళా సంఘాల సభ్యులు కూడా కౌజు పిట్టలను పెంచుకోవాలని, దాని ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ప్రతి 40 రోజులకు ఒక్కసారి వీటిని అమ్ముకోవచ్చని, మార్కెట్‌లో వీటికి మంచి డిమాండ్ ఉందని తెలిపారు.తదనంతరం చేపల పెంపక యూనిట్‌ను పరిశీలించి వారికి అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం సుజాతనగర్ మండలంలోని రవి హైబ్రిడ్ సీడ్స్ వారి క్షేత్రాన్ని సందర్శించి, వారు పండిస్తున్న అన్ని రకాల కూరగాయల తోటలను పరిశీలించారు.జిల్లాలో కనీసం 10 గుంటల స్థలం కలిగిన ప్రతి మహిళా రైతు కూరగాయల సాగు ప్రారంభించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం అవసరమైన మౌలిక వసతులు (జిఐ వైరు, ఎదురు గడలు, పాలిథిన్ పేపర్, విత్తనాలు, పెన్సింగ్) వివరాలతో తక్కువ ఖర్చుతో డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను రెండు రోజుల్లో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఆధారంగా జిల్లాలో 1000 మంది మహిళా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.పైలట్ ప్రాజెక్ట్‌గా లక్ష్మీదేవిపల్లి మండలంలోని రైతు వేదికలో కూరగాయల సాగు, మునగ సాగు, కొర్రమీను చేపల పెంపకం మరియు కౌజు పిట్టల పెంపకాన్ని మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టి పర్యవేక్షించాలని సూచించారు. సుజాతనగర్ మండలంలోని నాయకులగూడెం గ్రామంలో కొర్రమీను చేపల యూనిట్‌ను నిర్వహిస్తున్న శ్రీమతి మండే స్రవంతిని కలెక్టర్ అభినందించారు. అక్కడే కూరగాయలు, కౌజు పిట్టల పెంపకం చేపడితే అదనపు ఆదాయం లభిస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, సుజాతనగర్ యం.పి.డి.ఓ, యం.ఆర్.ఓ, లక్ష్మీదేవిపల్లి యం.పి.డి.ఓ, ఎపియం ఫాం, రెండు మండల ఎపియంలు మరియు సిసిలు పాల్గొన్నారు.

# అగర్వాల్ సమాజ్ సభ్యత్వ నమోదు కోసం వెబ్‌సైట్ శిక్షణ







**హైదరాబాద్ :ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అగర్వాల్ సమాజ్ తెలంగాణ సభ్యత్వ నమోదు ప్రచారం, వెబ్‌సైట్ శిక్షణకు సంబంధించి 5 జోన్‌ల సమన్వయకర్తలు, వివిధ శాఖల ఆఫీస్ బేరర్‌లతో రాఘవ రతన్ టవర్‌లోని అగర్వాల్ సమాజ్ మీటింగ్ హాల్‌లో ఒక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం యెుక్క ముఖ్య ఉద్దేశ్యం అన్ని శాఖల ఆఫీస్ బేరర్‌లను సభ్యత్వ ప్రచారంతో అనుసంధానించడం అగర్వాల్ సమాజ్ తెలంగాణ యాప్‌కు సంబంధించిన సమాచారాన్ని అందించడం. తొలుత అగ్రసేన్ జీ మహారాజ్ పూజార్చనలతో సభను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. మొదటి సెషన్‌లో ఈస్ట్ జోన్ సమన్వయకర్త మహేంద్ర అగర్వాల్, ఆ జోన్‌లోని శాఖల ఆఫీస్ బేరర్‌లకు, రెండవ సెషన్‌లో వెస్ట్ జోన్ సమన్వయకర్త ముకుంద్‌లాల్ అగర్వాల్, ఆ జోన్‌లోని శాఖల ఆఫీస్ బేరర్‌లకు, మూడవ సెషన్‌లో నార్త్ జోన్ సమన్వయకర్త దినేష్ అగర్వాల్, ఆ జోన్‌లోని శాఖల ఆఫీస్ బేరర్‌లకు, నాల్గవ సెషన్‌లో సౌత్ జోన్ సమన్వయకర్త టి. సునీల్ కుమార్ , ఆ జోన్‌లోని శాఖల ఆఫీస్ బేరర్‌లకు, ఐదవ సెషన్‌లో సెంట్రల్ జోన్ సమన్వయకర్త డి.పి. అగర్వాల్, ఆ జోన్‌లోని శాఖల ఆఫీస్ బేరర్‌లకు సమాచారం అందించారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షుడు రూపేష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ సీమా జైన్, కోశాధికారి అచల్ గుప్తా, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు సంజయ్ పసారి, రామావతార్ గుప్తా, వినయ్ అగర్వాల్, ఐటీ సెల్ కమిటీ చైర్మన్ రితేష్ అగర్వాల్, వైస్ చైర్మన్ ప్రేమ్ అగర్వాల్, రాజ్ కుమార్ అగర్వాల్, ఆశిష్ దోచానియా వెబ్‌సైట్ గురించి అందరికీ వివరంగా తెలిపారు. ఈ సమావేశంలో సుమారు 180 మంది సభ్యులు పాల్గొన్నారు. అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఐటీ కమిటీ చైర్మన్ రితేష్ అగర్వాల్, వైస్ చైర్మన్ ప్రేమ్ అగర్వాల్, రాజ్‌కుమార్ అగర్వాల్, ఆశిష్ దోచానియాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఐదు జోన్‌ల సమన్వయకర్తలు ఈ సభ్యత్వ ప్రచారాన్ని వేగవంతం చేసి, జయంతి ఉత్సవాల నాటికి 25,000 మంది సభ్యులను సమాజంలో చేర్చుకోవాలనే లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.

## విశ్వ బంధుత్వ దినోత్సవం - రక్త దాన శిబిరం

**కామారెడ్డిఆగస్టు 25. :(వార్తా ప్రభ ప్రతినిధి)** కామారెడ్డి : బ్రహ్మ కుమారీస్ పూర్వ ప్రశాసకురాలు ప్రకాశ్ మణి దాది 18 వ స్మృతి దినం సందర్భంగా దేశ వ్యాప్తంగా 22- 25 వరకు వరకు నిర్వహించే మెగా రక్త దాన శిబిరాలలో భాగంగా కామారెడ్డి లో సోమవారం రక్త దానం శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా దాది ప్రకాశ్ మణి కి శ్రద్ధాంజలి ఘటించారు. జిల్లా ఇంచార్జి వైద్యాధికారి డాక్టర్ ఫరీద బేగం, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఎం. రాజన్న, బి. రఘుకుమార్, యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి.రాంరెడ్డి ముఖ్య అతిథులు గా హాజరై శిబిరం ప్రారంభించారు. శిబిరం లో 35 మంది రక్తదానం చేశారు.

**వార్తా ప్రభ**

# హైదరాబాద్

## యూరియా పై గలమెత్తిన టీఆర్ఎస్

***రైతుల పక్షాన పోరాడిది టీఆర్ఎస్***
***కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య***



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, మండల కేంద్రంలో గత కొంతకాలంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య ఆధ్వర్యంలో సుజాతనగర్ రవి హైబ్రిడ్ సీడ్స్ క్షేత్రంలో సందర్శనకు వచ్చిన జిల్లా కలెక్టర్కు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఇబ్బందులకు గురిచేస్తున్న సహాయ సహకార సంస్థ. యూరియా కొరత ఏర్పడడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులపై చిన్నచూపు చూస్తున్నారని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని మాయమాటలు చెప్పి రుణమాఫీ దేవుడు ఎరుగు యూరియాకి లైన్లో రైతులను నిలబడుతున్నారని రైతులపై ముసలి కన్నీరు కారుస్తున్న ఈ పాలక వర్గం. ఎక్కడ చూసినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రైతుల గోస కన్నీరు మున్నీరుగా వినిపిస్తుంది అని అన్నారు రైతులు ఎరువుల కోసం లైన్లో క్యూలు కడుతుంటే వారిపై జాలీ దయ చూపని రేవంత్ రెడ్డి సర్కార్ అని అన్నారు సహకార సంస్థలు యూరియా తీసుకోవాలంటే రైతు తప్పనిసరిగా ఆధార్ కార్డు అవసరమని వారు పెట్టిన నిబంధనకు రైతులు అనేక ఇబ్బందులు పడుతూ ఒక్క రైతుకు ఒక్క యూరియా కట్ట మాత్రమే అనే నినాదంతో ఈ ప్రభుత్వం పని చేస్తుందని దుయ్యబట్టారు రైతులకు సరైన సమయంలో ఎరువులను సరఫరా చేయక పోతే రాబోవు రోజుల్లో రైతు పక్షాన బిఆర్ఎస్ పార్టీ నిలబడి కలబడి పోరాడుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల రైతులు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి లావుడియా సత్యనారాయణ పెద్ద మల్ల నరేంద్ర ప్రసాద్ కనుకుంట్ల రాములమ్మ, మాచిన శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ దుర్గా మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,ఆగస్టు 25 (వార్తాప్రభ):**చందానగర్ డివిజన్ పరిధిలోని కె,ఎస్,ఆర్ ఎనక్లేవ్ కాలనీ లో సర్వీ సమాజ్ ట్రస్ట్ శేరిలింగంపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గామాత అమ్మవారి పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పిఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రామరాజు మరియు సర్వీ సమాజ్ ట్రస్ట్ సభ్యులు అధ్యక్షులు మనోజ్ చౌదరి,మంగిలాల్ పరిహరియా చౌదరి,వినోద్ చౌదరి,దేవరంజీ,బిక్రమ్ జి,కంగర్ సొయాల్ చౌదరి,హనుమన్ సోయల్ చౌదరి,మంగిలాల్ సొన్వర చౌదరి,వినోద్ గెహ్లోట్ చౌదరి వినయ్ చౌదరి,కెహ్వారామ్ చౌదరి మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాడైనా... నేడైనా తోడుగా నిలుస్తా!!

- ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా
- అధైర్యపడవద్దు అని కుటుంబాలకు భరోసా
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 25 (వార్తాప్రభ ప్రతినిధి)**నాడైనా... నేడైనా ప్రజలకు తోడుగా నిలుస్తూ సేవ చేస్తున్నామని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం నియోజకవర్గం పరిధిలోని ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు చందర్. వారికి ధైర్యాన్ని చెప్పి భరోసాని ఇచ్చారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని తెలిపారు. శోకాతప్త హృదయాలతో తీవ్ర బాధలో ఉన్న కుటుంబాలను కలిసి ధైర్యం చెప్పిన చందర్ మనసుని పలువురు అభినందించారు.

# ఎడిటోరియల్

## వదిలేస్తే.. వైసీపీలోకా.. బీజేపీలోకా..!


టీడీపీ నాయకుల వ్యవహారంపై ఆపార్టీ అధినేత, సీఎంచంద్రబాబు కూపీ లాగుతున్నారు. తాను పదే పదే హెచ్చరిస్తున్నా.. కొందరు నాయకులు ఏమాత్రం వినిపించుకోకపోవడం, విన్నట్టే నటించడం.. తర్వాత యథా ప్రకారం వారి పనులు వారు చేసుకుని పోతుండడంపై చంద్రబాబు సీరియస్ అయ్యారు. అవుతు న్నారు కూడా. "అసలిలాఎందుకు చేస్తున్నారు?" అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇదే విషయంపై చంద్రబాబు అంతర్గతంగా శనివారం చర్చించారు. ఏం జరుగుతోంది? అనేది తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు."మనోళ్లు వేరేవాళ్లకు టచ్‌లో ఉంటున్నారా?" అని కీలక నాయకుడిని అడిగిన చంద్రబాబు దీనిపై అంత ర్గత విచారణ చేయాలని కూడా చెప్పుకొచ్చినట్టు తెలిసింది. శనివారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా పార్టీ నాయకులతో చంద్రబాబు రెండు గంటలకు పైగానే చర్చలు జరిపారు. ఈ సమావేశంలో ప్రధానంగా పార్టీ లో దూకుడుగా ఉన్న నాయకులు, పార్టీ పరువుకు భంగం కలిగిస్తున్న నాయకుల వ్యవహారంపై చర్చించా రు. ఒకరిద్దరు ఎమ్మెల్యేల నుంచి ఓ ఎంపీ వరకు పార్టీలో దూకుడుగా వ్యవహరిస్తున్నారు.ప్రజల కన్నా.. వివాదాల చుట్టూనే వారు తిరుగుతున్నారు. ఈ వ్యవహారం చంద్రబాబును కలవరపరుస్తోంది. అయితే.. వారిని ఇప్పటికే రెండు నుంచి మూడు సార్లు హెచ్చరించారు. కానీ, మార్పు మాత్రం కనిపించడం లేదు. దీంతో వారి ధైర్యం-ధీమా వ్యవహారాలపై చంద్రబాబు కూపీ లాగినట్టు తెలిసింది. వారేమైనా.. ఇతర పార్టీలతో టచ్‌లో ఉన్నారా? అని ఆరా తీశారు. వాస్తవానికి చాలా మంది నాయకులు ఇతర పార్టీలతో టచ్‌లో ఉన్న విషయం తెలిసిందే. వైసీపీ నేతలతో ఇంకా టచ్‌లోనే ఉన్నారు.ఇటీవల కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శ్రీకాంత్‌కు పెరోల్ ఇప్పించారు. ఈయన వైసీపీ నాయకుడు. ఇది వివాదంగా మారింది. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి కూడా.. వైసీపీ నాయకులతో టచ్‌లో ఉన్నారని తెలిసింది. ఇక, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా.. వైసీపీ అగ్రనేతలతో టచ్‌లో ఉన్నారు. దీంతో వారంతా ఏమాత్రం కఠిన చర్యలు తీసుకున్నా.. ఆ పార్టీకి టచ్‌లోకి వెళ్లిపోవడమే కాదు.. కండువాలు మార్చినా మారుస్తారన్న చర్చ జరుగుతోంది. ఇది కాకపోతే.. బీజేపీ కూడా రెడీగానే ఉంది. ఇటీవల మాధవ్.. పరోక్షంగా ఈ విషయాన్ని చెప్పుకొచ్చారు. దీంతో చంద్రబాబు.. తర్జన భర్జన పడుతున్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్మారక భవనానికి అనుమతులు మంజూరు-ఎంపీ బాలసౌరి.



**మచిలీపట్నం ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పార్లమెంట్ కార్యాలయంలో జనసేన ఎంపీ వల్లభనేని బాలసౌరి పత్రికా సమావేశం నిర్వహించారు. ఎంపీ వల్లభనేని బాలసౌరి మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరుతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్మారక భవనానికి అనుమతులను మంజూరు చేస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 40 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ మొదటి విడతగా 6.50 కోట్ల రూపాయలను విడుదల చేయడం శుభ పరిణామం అని, సెప్టెంబర్ నెలలో భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణానికి అవసరమైన 10 కోట్ల రూపాయల ను సి ఎస్ ఆర్ ఫండ్స్ నుండి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. మచిలీపట్నం రైల్వే స్టేషన్ ఆధునికి కరణ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ప్రజల సౌకర్యార్థం రెండు లిఫ్టులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మచిలీపట్నం ప్రాంత నిర్మాణానికి వందల కోట్ల రూపాయలు కేటాయించడానికి సంసిద్ధంగా ఉందని, గతి శక్తి యోజన పథకం ద్వారా గుడివాడ నియోజకవర్గం నుండి విజయవాడ వరకు నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణానికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరి అనుమతులు మంజూరు చేయడం పట్ల మచిలీపట్నం పార్లమెంట్ పరిసర తరఫున కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ నుండి ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి వరకు ఆరు లైన్ల గ్రీన్ ఫీల్డ్ రహదారికి డిపిఆర్ రూపొందించడం జరిగిందని, ఆ రహదారి నిర్మాణం మచిలీపట్నం పోర్టుకు అనుసంధానం చేస్తూ మచిలీపట్నం వరకు విస్తరించేలా అధికారులతో కలిసి సర్వే చేపడుతున్నట్లు తెలిపారు.

## చేతి కర్ర చేయు మేలు



వృద్ధాప్యమున తోడుగా
ఉంటుంది ఆసరాగా
ఊత కర్ర వృద్ధులకు
సాయపడును కొడుకుగా
మేలు చేసే స్నేహితుడు
నడిపించును ప్రేమగా
చేతి కర్ర ఉండునోయ్!
వెన్నంటే నీడగా
వయసులోని వారికది

ఇస్తుందోయి ఊతము
విలువైన సాధనమది
అందించు స్నేహనేస్తము
చేతి కర్ర, దుడ్డు కర్ర
చూడు చూడు ఊత కర్ర
కర్రల్లో పలు రకాలు
ఉపయోగం వేనవేలు

**గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,9966414580

## కొత్త ఆలోచనలే వ్యాపారానికి పెట్టుబడి

● **కె బి ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి కృష్ణవేణి**






**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 25:(వార్తా ప్రభ ప్రతినిధి)**సమాజ అవసరాలకు కొత్త ఆలోచనలు జోడించి వస్తువులు, సేవల ఆధారంగా వ్యాపారాన్ని రూపొందిస్తే విజయం సాధించడం ఎంతో తేలిక అని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి అన్నారు. పిజి కళాశాల మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం వరల్డ్ ఎంట్రప్రెన్యూర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంబిఎ విద్యార్థులు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను కృష్ణవేణి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిరంతర అన్వేషణ, పరిశీలన, పరిశోధన వ్యాపారానికి పునాది వేస్తాయన్నారు. పోటీతత్వం అలవరచు కోవాలని, సాంకేతికతను జోడించినప్పుడే వ్యాపారం విజయవంతం అవుతుందన్నారు. సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ సరికొత్త వ్యాపార ఆవిష్కరణలకు కళాశాల పక్షాన చేయూత అందిస్తామన్నారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ వ్యాపారం వల్ల వ్యక్తిగత అభివృద్ధితో పాటు దేశాభివృద్ధి కూడా సాధ్యమవుతుందన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను సందర్శించారు. పి.జి కోర్సెస్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేష్, మేనేజ్మెంట్ విభాగాధిపతి రవికిరణ్, అధ్యాపకులు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు వంగవీటి మోహనరంగా పేరు పెట్టాలి

● **కాపు సామాజిక వర్గ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్**



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 25: (వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లాకు స్వర్గీయ వంగవీటి మోహన రంగారావు జిల్లాగా పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి కాపు సామాజిక వర్గ ప్రముఖులు, సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గతంలో కూడా జిల్లాల పునర్విభజన సందర్భంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పశ్చిమ కృష్ణా ప్రాంతానికి వంగవీటి మోహనరంగా జిల్లాగా పేరు పెట్టాలని తాము ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. పేద ప్రజల పాలిట పెన్నిధిగా నిలిచిన దివంగత శాసనసభ్యులు వంగవీటి మోహన రంగారావు విజయవాడ ప్రజలకే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ చిరపరిచితులని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్వర్గీయ వంగవీటి రంగా అనేక పోరాటాలు చేశారని, ఆ క్రమంలోనే పేదల ఇళ్ల పట్టాల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో 1988 డిసెంబర్ 26వ తేదీన హత్యకు గురయ్యారని పేర్కొన్నారు. రంగా హత్య అనంతరం విజయవాడ నగరంలో ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారని, దాదాపు ముప్పై రోజులు పాటు కర్ఫ్యూ విధించడం జరిగిందని గుర్తు చేశారు. అటువంటి ప్రజానాయకుడైన స్వర్గీయ మోహనరంగా పేరును ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లాకు పెట్టడం సముచితమని పేర్కొన్నారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ పుట్టిన గడ్డ నిమ్మకూరు కృష్ణా జిల్లాలో ఉందని కావున కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ జిల్లాగా పేరు పెట్టడం సముచితమని ఆకుల శ్రీనివాస్ వివరించారు. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు . జిల్లాల పునర్విభజన , పేర్లు తదితర అంశాలపై ఏర్పాటైన మంత్రి వర్గ ఉప సంఘానికి కూడా ఈ మేరకు తాము వినతి పత్రం సమర్పించనున్నట్లు ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు.

## భవానీపురంజోజి నగర్ లోని 42 ఫ్లాట్స్ బిల్డింగ్ లు తొలగింపు ఉపసహంరించుకోవాలి

● **సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు...**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** – కోర్టు నుండి నోటీసులు, సిఫార్సులు వచ్చాయనే వంకతో ఫ్లాట్స్ ను తొలగించడం అన్యాయమని విజయవాడ నగర సీపీఐ కార్యదర్శి జి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తంచేశారు. సంవత్సరాల తరబడి నివాసం ఉంటున్న వారిని పోలీసులను మోహరించి, అకస్మాత్తుగా తొలగించే ప్రయత్నం దారుణమన్నారు. సోమవారం ఉదయం కొందరు వ్యక్తులు 42 ఫ్లాట్స్ లో ఉన్న కట్టడాలు కూల్చే యత్నాలు స్థానికులు తిప్పికొట్టారు. వెస్ట్ డివిజన్ పోలీసు బలగాలు ఆ ప్రాంతాల్లో మోహరించారు. వెస్ట్ ఏ సి పీ దుర్గారావు సంఘటన స్థలానికి చేరుకుని శాంతి భద్రతల కు విఘాతం కలుగకుండా తమ సిబ్బంది తో నిలువరించారు.ఈ సందర్భంగా సంఘటన స్థలానికి చేరుకున్న సీపీఐ నాయకులు జి కోటేశ్వరరావు బాధితులకు మద్దతు ప్రకటించారు. సంఘటన స్థలంలో ఆయన మాట్లాడుతూ.....42 ఫ్లాట్స్ నివాసితులు న్యాయం కోసం సుప్రీం కోర్టు ను ఆశ్రయించారని, 29వ తేదీ వాయిదా ఉందని అప్పటి వరకు తొలగింపు చర్యలు ఉపసహంరించుకోవాలి..ప్రతిపక్ష పార్టీ వారు అధికార పార్టీ లో ఉన్నప్పుడు ఒక పాత్ర, ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఒక పాత్ర పోషిస్తున్నారని ఆరోపించారు .స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, కార్పోరేటర్లు ఆలోచించి, సుప్రీం కోర్టులో న్యాయం వచ్చే వరకు తొలగింపు చర్యలు ఉపసరించుకోవాలని ఆయన సలహా ఇచ్చారు. సుప్రీం తుది తీర్పు వచ్చే వరకు తొలగింపు చర్యలు నిలిపి వేయాలని సీపీఐ విజయవాడ నగర సమితి తరుపున విజయవాడ పోలీస్ కమిషనర్, రెవెన్యూ అధికారులకు కోరారు.. సీపీఐ రాష్ట్ర మహాసభలు ఒంగోలు జరుగుతున్న తరుణంలో సీపీఐ నగర నాయకత్వం అంతా ఇక్కడే ఉందన్నారు.సుప్రీం కోర్టు తీర్పు వచ్చే వరకు గడువు ఇవ్వాలని కోరారు..

## బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన బి.పి.మండల్

**ఆంధ్రప్రదేశ్ బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు - కేసన శంకరరావు**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అనాదిగా సామాజిక అన్యాయానికి గురైన వెనుకబడిన తరగతులకు చెందిన ఓబీసీల జీవితాలలో వెలుగులు నింపిన, బడుగుల ఆరాధ్య దైవం బి.పి. మండల్ అంటూ,ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కొనియాడారు. ఆగస్టు 25,బిందేశ్వరి ప్రసాద్ మండల్ జయంతి సందర్భంగా, స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో వారి చిత్రపటానికి పలువురు బీసీ నేతలు పూలమాలలు వేసి,స్వీట్లు పంచుకుంటూ ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూ, మండల్, బీహార్ లోని మధేపురాకు చెందిన ఓ భూస్వామ్య యాదవ కుటుంబ బిహారీలాల్ మండల్-సీతాపతి మండల్ దంపతులకు జన్మించారు. వారు ధనస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ,తన జీవితకాలమంతా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసమే కృషి చేశారన్నారు. సోషలిస్టు భావజాలంతో పలు రాజకీయ పార్టీలలో పనిచేసి, పలుమార్లు ఎమ్మెల్యేగా,ఎంపీగా పేదలు-బడుగులకు సేవ చేశారన్నారు . 1968లో బీహార్ కు 7వ ముఖ్యమంత్రిగా, తన మంత్రివర్గంలో మొట్టమొదటిసారిగా అట్టడుగు వర్గాలకు చెందిన ఓబీసీలకు పెద్దపీట వేశారన్నారు. తన ఓబీసీ వర్గాలకు అన్యాయం జరుగుతుందన్న కారణంతో తన సీఎం పదవిని కూడా తృణప్రాయంగా త్యజించిన గొప్ప నాయకుడు వారన్నారు.వీరు మంచి పార్లమెంటేరియన్ గా, 2 వ జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గా మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. దేశవ్యాప్తంగా పర్యటించి,ఓబీసీల జీవన స్థితిగతులను అధ్యయనం చేసి, వారి సాధికారితకు ప్రతిపాదించిన 42 సిఫారసులతో ఆనాటి రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ కు నివేదిక సమర్పించారన్నారు. మండల్ కమిషన్ నివేదికను ఒక దశాబ్దం పాటు ఇందిరాగాంధీ అటకెక్కించినప్పటికీ,ప్రధాని వీ.పీ. సింగ్ విద్య-ఉద్యోగాలలో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ,మండల్ సిఫారసులను అమలు జరిపారన్నారు. దీనితో దేశవ్యాప్తంగా ఎందరో నిరుద్యోగ ఓబీసీ యువత మేలు పొందారన్నారు. బి.పి.మండల్ తన సిఫారసులలో జనాభాలో సగభాగంగా ఉన్న ఓబీసీల తో పాటు, ఓబీసీ మహిళలకు కూడా చట్టసభలలో రిజర్వేషన్లు ఉండాలని ప్రతిపాదించారన్నారు. అందుకే బిపి మండల్ స్ఫూర్తితో వారి ఆశయాల సాధన కోసం చట్టసభలలో ఓబీసీలకు రిజర్వేషన్లివ్వాలని,33 శాతం మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు సబ్- కోటానిస్తూ చట్ట సవరణ చేసి అమలు చేయాలన్న ప్రధాన డిమాండ్లతో గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. అలాగే మిగిలిన 40 మండల్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు జరపాలని,ఇలా ఓబీసీల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఓబీసీ సంఘాల నాయకులతో పాటు మొత్తం ఓబీసీ సమాజం నడుం బిగించి పోరాడాలని శంకరరావు పిలుపునిచ్చారు. ఇంకా ఈ జయంతి వేడుకలలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం బాబాజీ, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, సీనియర్ బీసీ నాయకులు కేసన కోటేశ్వరరావు,వాకా వెంకటేశ్వరరావు,ఏ.శ్రీనివాస్, జంజనం వరప్రసాద్, దానా గౌడ్, యువజన నాయకులు సిరాజ్,శివ, గోపి, నాగబాబు పలువురు బీసీ నాయకులు పాల్గొని మండల్ కు ఘనంగా నివాళులర్పించారు.

## మచిలీపట్నం జనసైనికుడు కర్రీ మహేష్ పై సస్పెన్షన్ వేటు.



**మచిలీపట్నం ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జనసేన పార్టీ కార్యాలయంలో బండి రామకృష్ణ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కర్రీ మహేష్ పై సస్పెన్స్ వేటు విధించారు. హోంగార్డు పై దాడికి పాల్పడినందుకు కర్రి మహేశ్ పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. ఇటువంటి సంఘటనలు జరగటం దురదృష్టకరమని విచారణ వ్యక్తం చేశారు. కర్రి మహేష్ పై వచ్చిన ఆరోపణల పై జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం రద్దు తో పాటుపార్టీ అధికారికంగా కార్యక్రమాలు, కార్యకలాపాలకు దూరంగా ఉంచుతామని తెలిపారు.

## రెడ్డిగూడెంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి



**రెడ్డిగూడెం ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి):**రెడ్డిగూడెం మండలంలో ఈరోజు క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రజలకు నూతన సాంకేతికత ద్వారా సౌకర్యవంతమైన, పారదర్శకమైన రేషన్ పంపిణీ అందించడమే చంద్రబాబు నాయుడు ప్రభుత్వ లక్ష్యం అని పాల్గొన్న నాయకులు అన్నారు.ఈ సందర్భంలో మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో) , కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా రెడ్డిగూడెం మండల టిడిపి అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొని, ప్రజలకు ఈ నూతన వ్యవస్థ ప్రయోజనాలను వివరించారు.స్మార్ట్ రేషన్ కార్డులు అమలులోకి రావడం వలన ఎలాంటి అవకతవకలు లేకుండా, ప్రతి అర్హత ఉన్న కుటుంబానికి సరైన సమయానికి సరుకులు అందుతాయి. గ్రామీణ ప్రజలకు ఇది ఒక పెద్ద ఉపశమనం. ఈ సాంకేతిక పరిజ్ఞానం వలన నిజమైన లబ్ధిదారుడే ప్రయోజనం పొందుతాడు" అని ఆయన పేర్కొన్నారు.స్థానికులు ఈ నూతన పద్ధతిని స్వాగతిస్తూ, ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో "75" ఫిర్యాదులు.





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించారు.ఈ నేపథ్యంలో సోమవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి , "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 75 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.సోమవారం అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలకు సంబంధించినవి 46, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 5, కొట్లాటకు సంబంధించినవి 2, వివిధ మోసాలకు సంబంధించినవి 1, మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి 6, దొంగతనాలకు సంబంధించి 1, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 14, మొత్తం 75 ఫిర్యాదులును స్వీకరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

## డ్రగ్స్ వద్దు జీవితం వద్దు బ్రో -ఎన్జీవో ఆకూరి శ్వేత




**మచిలీపట్నం ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నందు చిలకలపూడి పాండురంగ హై స్కూల్ లో డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థుల పాత్ర ఎంతో గణనీయమైందని యువతీ యువకులు విద్యార్థులు డ్రగ్స్ అనే విషపు ఊపిరిని తీసుకుంటూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ శరీరానికి హానికరం మాత్రమే కాదు కుటుంబం, సమాజాన్ని నష్టం కలిగిస్తుందని ఒకసారి వాడటం మొదలుపెడితే మానడం కష్టమని, డ్రగ్స్ వాడకంతో వచ్చే సమస్యలలో ముఖ్యమైనవి గుండె సంబంధిత మానసిక వ్యాధులు పై ప్రభావితం చేస్తాయని, కుటుంబ సమస్యలు నేరాల బాటలోకి వెళ్లే ప్రమాదం ఉందని, దేశ అభివృద్ధిలో మన పాత్ర ఉండాలి అంటే మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవడానికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ను విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చిలకలపూడి ప్రొహిబిషన్ ఎస్సై చందన , రోటరీ క్లబ్ ప్రెసిడెంట్, ఆకర్ష ఫౌండేషన్ నవజీవన్ బాల భవన్ , ఈగల్ టీం, ఎన్జీవో శ్వేత, స్కూల్ ప్రిన్సిపల్ , స్టాప్500 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

# 42 ప్లాట్స్ వందలాది మంది బాధితులు రోడ్డున పడుతున్నారు..

● కోర్టుని తప్పుదోవ పట్టించి స్థలాన్ని కబ్జా చేయాలని కొంతమంది ప్రయత్నం చేస్తున్నారు.. ● నోటీసులు ఇచ్చామని ఖాళీ చేసే ప్రయత్నం చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారు.. ● మునిసిపల్ ప్లాన్ ఉంది.. బ్యాంక్ లోన్ ఉంది.. అన్ని అనుమతులతో నిర్మాణం జరిగింది ● .పోలీసులు, ప్రభుత్వాలు పేదవారికి కాపాడాలి.. పేద వారి పొట్ట కొట్టడానికి ప్రయత్నం చేస్తుంది.. ● జనసేన పార్టీ వాళ్ళే కబ్జా చేస్తున్నారు.. మళ్ళీ వాళ్లే ఇక్కడ ఆందోళనలు చేస్తున్నారు ● అధికారం లోకి వొచ్చి 14నెలలు ఐయినా పేదలకు ఒక ఇల్లు కట్టలేదు..● పేద వారి ఇల్లు కూల్చడమేనా పీ 4 అంటే....మహిళలను జుట్టులు పట్టుకొని లాగి పడేస్తున్నారు....● మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ధ్వజం







**విజయవాడ పశ్చిమ ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక భవానీపురం జోజి నగర్ లోని కరెంట్ ఆఫీస్ రోడ్ లోని 42 ఫ్లాట్లలోని ఇళ్లను పడగొట్టడానికి పోలీసులు కలిసి కొంతమంది యత్నించారు, 42 ఫ్లాట్ల యజమానులకు అండగా నిలిచి వారితో రోడ్ పై బయటయించి నిరసన తెలిపి కూల్చివేతలను అడ్డుకున్న మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు మరియు తదితరులు ఆందోళనలు చేపట్టారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని భవానీపురం కరెంట్ ఆఫీస్ రోడ్ లో 42 మంది బాధితులు రోడ్ న పడే పరిస్థితి వచ్చిందన్నారు. 42 మంది యజమానులను కోర్ట్ లో ఎక్స్ పార్టీ చేసి, ఈ భూములు తమవని కోర్ట్ లో తప్పుడు వాగ్మూలాని ఇచ్చి ఈ స్థలాన్ని కబ్జా చేయాలనీ కొంతమంది ప్రయత్నిస్తున్నారని దానిని అడ్డుకోవడానికి వైసిపి తరుపున రావడం జరిగిందన్నారు. నోటీసులు ఇచ్చామని ఏదోరకంగా 42 కుటుంబాలను ఇక్కడ నుంచి కాళీచేయించాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇంత దుర్మార్గమైన సంఘటన జరుగుతుంటే స్థానిక ప్రజాప్రతినిధులు ఎం చేస్తున్నారని ప్రశ్నించారు. మహిళలందరూ చాలా బాధతో ఆవేదనతో పోలీసుల కాళ్లు పట్టుకొని తమ మనుగడ కొనసాగించమని బ్రతిమిలాడుకుంటున్నారన్నారు. ఈ స్థలాలకు ముసిపిల్ ప్లాన్ ఉందని, బ్యాంక్ లో కూడా ఈ స్థలాలపై లోన్లు ఉన్నాయని పెద్ద పెద్ద బిల్డింగ్ లు కూడా ఇక్కడ కట్టారని. 42 మంది యజమానులకు తెలియకుండ కొంతమంది ఈ స్థలం తమదని కోర్ట్ ని తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నించారన్నారు. విజయవాడ లోని పోలీసులు వ్యవస్థ అంత కూడా ఇక్కడే ఉందని పొలిసు వ్యవస్థ గాని ప్రభుత్వాలు గాని ప్రజలను కాపాడాల్సింది పోయి వారిని రోడ్డున పడేసే విధంగా వ్యవహరిస్తున్నారన్నారని ఆయన ఆరోపించారు.పేద ప్రజల పొట్ట కొట్టడానికి నగరంలోని పోలీసులందరు ఇక్కడ ఉన్నారని ఇది చాలా బాధాకరమన్నారు. మానవతా దృక్పధంతో ప్రతి ఒక్కరిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వీలందరిని రోడ్ మీద పడేయడం చాల బాధాకరమని, ఇదేనా కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు అని ప్రశ్నించారు. కనీసం 15 నెలలలో కూటమి ఒక ఇల్లు కట్టలేదని కానీ ఇక్కడున్న కుటుంబాలని రోడ్డున పడేస్తున్నాయని పి 4 అంటే ఇదేనా అన్ని ప్రశ్నించారు. నిలువు నీడ కోసం రూపాయి రూపాయి కూడబెట్టుకొని 42 మంది ఇక్కడ ఇల్లు కట్టుకుంటే ఈ విధంగా జరగడం చాలా బాధాకరమన్నారు. 42 మంది ఫ్లాట్ యజమానులకు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేసారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, అధికార ఇతర ప్రజా ప్రతినిధులు పేదవారి తరుపున ఉంటారా లేదా పెత్తందారుల పక్షాన నిలబడతార అని తేల్చాలన్నారు. ఇంత జరుగుతుంటే స్థానిక ప్రజాప్రతినిధులెవరు స్పందించలేదన్నారు. దాదాపు రెండు నెలలు నుంచి నిరసన వ్యక్తం చేస్తుంటే ఒక రోజు జనసేన వాళ్ళు, ఒక రోజు టిడిపి వాళ్లు వచ్చి మీకు అండగా ఉన్నామని మీ పని అయిపోయిందని మాటలు చెప్పి వెళ్లిపోయారన్నారు. మహిళలు అన్ని కూడా చూడకుండా జుట్టు పట్టుకొని ఇంట్లో నుంచి బయటకి లాగి పడేసే పరిస్థితి కనపడుతుందన్నారు. మహిళలను ఈ విధంగా అవమానించడం చాలా బాధాకరమన్నారు. ఓట్లేసి గెలిపించినందుకు ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలవాలన్నారు. పేద వారికీ నిలువు నీడ లేకుండా కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. ఎంపీ , ఎమ్మెల్యే స్పందించాలన్నారు,..... పేదల తరుపున నిలబడతారు, పెత్తందారుల తరుపున నిలబడతారాని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా వైసిపి అధ్యక్షులు దేవినేని అవినాష్, వైసిపి రాష్ట్ర నాయకుల పోతిన మహేష్, వైసిపి కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

### భరోసానిచ్చిన కూటమి నేతలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎం ఎల్ ఏ సుజనా చౌదరి ఆదేశాలతో 46 వ డివిజన్ కు చెందిన దాసరి శేఖర్ కుటుంబానికి ఎం ఎల్ ఏ కార్యాలయ సిబ్బంది కూటమి నేతలతో కలిసి సాయమందించారు.లంబాడిపేట,రామారావు వీధి కొండ ప్రాంతానికి చెందిన దాసరి శేఖర్ (32) ఈ నెల 17 న రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన దాసరి శేఖర్ కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబానికి సాయం అందించాలని టీడీపీ ఎస్ సీ సెల్ అధికార ప్రతినిధి చుక్కా నరేష్, ఎన్డీఏ కార్యాలయం దృష్టికి తీసుకెళ్లారు.ఎం ఎల్ ఏ సుజనా చౌదరి ఆదేశాలతో కార్యాలయ సిబ్బంది సోమవారం మృతుని భార్య దాసరి సుజాతను కూటమి నేతలతో కలిసి పరామర్శించారు. రూ 5 వేలను ఆర్థిక సాయం అందించారు .ప్రమాదం గురించి ఆరా తీశారు. వారికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసానిచ్చారు.కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు గుర్రం కొండ,అవ్వారు బుల్లబ్బాయి, చుక్కా నరేష్, షేక్ సుభాని, ధనాల శ్రీనివాసరావు, ఉప్పుడి రాము, ప్రవీణ్, బాజీ ,మంగళ పురి మహేష్, బెవర మురళి కృష్ణ,ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది చింతా సృజన్( బాబీ ) కొల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు..

# నిబంధనలు ఉపేక్షిస్తే సహించేది లేదు

### వినాయక చవితి మండపాల నిర్వాహకుల సమావేశంలో సిఐ చంద్రశేఖర్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25(వార్తా ప్రభ ప్రతినిధి):**ఈనెల 27 జరగబోయే వినాయక చవితి మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పని సరి అని తెలిపారు ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్. మతసామరస్యానికి ప్రత్యేక గా అందరూ పండగ వాతావరణం లో వినాయక చవితి జరుపుకోవాలని,వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పక నిబంధనలు పాటించాలనీ సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.డీజే లకు అనుమతి తప్పనిసరిని, ఎవరికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 10 గంటల వరకు మాత్రమే మైకులకు పర్మిషన్ ఉందన్నారు. గణేష్ నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, కమిటీ సభ్యులు పూర్తి బాధ్యత వహించాలని తెలిపారు. నిబంధనలు దాటితే పర్మిషన్ కాన్సిల్ చేస్తాం అని, నిబంధనలతో కూడిన కరపత్రాలను వారికి అందజేశారు అన్నిటిని తప్పక పాటించాలని తీవ్రంగా హెచ్చరించారు.

## ప్రజలకు వాస్తవాలు తెలియాలి సందర్భం వచ్చినప్పుడు అన్ని నిజాలను

# బయటికి తెలియజేయాల్సిందే

● విజయవాడ సిపి గారూ శ్రీ లక్ష్మీ రామా కోఆపరేటివ్ సొసైటీ బాధితులకు మీరు అండగా నిలవాలి, కొంత సమయం ఇవ్వాలి ● ఈ కోఆపరేటివ్ సొసైటీకి సంబంధించి మీరు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలి. ● స్థానిక ఎమ్మెల్యే గానీ స్థానిక ఎంపీ కేశినేని చిన్ని గాని బాధితులకు అండగా నిలవరా? ● వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ సూటి ప్రశ్న





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేద సామాన్య వర్గాలు కట్టుకున్న ఇళ్లను కూల్చడానికి పెట్టుబడిదారులకు అండగా ఉండడానికి విజయవాడ నగరంలో ఉన్న పోలీసు బలగమంతా శ్రీ లక్ష్మీ రామా కోఆపరేటివ్ సొసైటీ వద్దనే తిష్ట వేశారా? అంటూ వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ సూటిగా ప్రశ్నించారు.ఇక్కడేమన్నా ప్రభుత్వ స్థలమా?....కబ్జా కు గురి అవుతుందా ఇంత పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. ఎవరికి అండగా నిలబడడం కోసమో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.సుమారు 30 సంవత్సరాల కిందట శ్రీ లక్ష్మీ కోఆపరేటివ్ సొసైటీ భూములను కొనుగోలు చేసి కార్పొరేషన్ నుంచి ప్లాన్లు పొంది ఇంటి పనులు చెల్లిస్తూ కరెంటు బిల్లులు కడుతూ బ్యాంకు లోన్లు తెచ్చుకొని ఇళ్లను నిర్మాణం చేసుకుంటే కొంతమంది అక్రమంగా కాగితాలను సృష్టించి కోర్టు ద్వారా ఆర్డర్ తెచ్చుకుని అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు.గత నెలలో కూడా ఈ సొసైటీ వాళ్ళు చేసే ధర్నాకి నేను మరియు వెల్లంపల్లి శ్రీనివాస్ సంఘీభావం తెలియజేశాం. బాధితులందరూ ప్రాధేయపడిన ఎందుకు కనికరం చూపడం లేదు. ఈ కేసులో చాలా వెలుగు చూడని నిజాలు ఉన్నాయి వాటిలో ముఖ్యంగా ఈ సొసైటీలో కొంతమంది జనసేన పార్టీ సభ్యత్వం ఉన్నవారు సానుభూతిపరులు మా భూములు కాపాడి మాకు న్యాయం చేయమని పవన్ కళ్యాణ్ కి జనవాణిలో కూడా ఫిర్యాదు చేసి ఉన్నారు, బాధితులు తరఫున ఎనిమిది లక్షల రూపాయలు డబ్బులు తీసుకుని కోర్టులో కేసు వేయించింది. జనసేన పార్టీ తరఫున ఎమ్ ఎస్ ఎమ్ ఈ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ మరియు పశ్చిమ నియోజకవర్గంలోని ఠాగూర్ అజయ్ వర్మ, అదేవిధంగా ఈ భూమిని కోర్టు ద్వారా ఆర్డర్ పొంది భూమిని స్వాధీన పరుచుకోవాలనుకుంటున్నది పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్ జనసేన పార్టీ కార్పొరేటర్ మహదేవ్ అప్పాజీ వాళ్ళ అన్నయ్య మహాదేవ హరి, బాధితులను స్థలాలు ఖాళీ చేయాల్సిందిగా కోర్టు కమిషన్ తరపున ఈ ప్రాంతానికి వచ్చింది కూడా ఉమ్మడి కృష్ణాజిల్లా లీగల్ సెల్ కు సంబంధించిన పి ఆర్ కె కిరణ్ అండ్ టీం.అని ఆయన కుండ బద్దలు కొట్టినట్టు గా ప్రకటించారు. బాధితుల తరుపున తాను అండగా ఉంటామని ప్రకటించారు.

# హోంగార్డుపై దాడి చేసిన జనసేన పార్టీ కర్రి మహేష్.



**మచిలీపట్నం ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ఎనిమిదో డివిజన్ ఆర్టీసీ కాలనీ లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ మోహనరావు పై ఆ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ కర్రి మహేష్ దాడికి పాల్పడ్డాడు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డుపై కర్రీ మహేష్ మద్యం మత్తులో దాడికి పాల్పడడమే కాక పోలీసు శాఖ పై బండ బూతులతో విరుచుకుపడ్డాడు. గాయపడిన హోంగార్డు ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ కర్రీ మహేష్ పై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మచిలీపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా రాత్రి సమయంలో పూటుగా మద్యం సేవించి విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డుపై దాడికి పాల్పడటం సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.హోంగార్డుపై దాడి చేయడమే కాక తాగిన మైకంలో విచక్షణ కోల్పోయి కృష్ణాజిల్లా పోలీస్ అధికారులను దూషించాడు. హోంగార్డు పై దాడికి పాల్పడిన కర్రీ మహేష్ పై స్టేషన్ బెయిల్ కేసు నమోదు చేయటం పోలీసు అధికారుల తీరు పై పలువురు విమర్శిస్తున్నారు. క్రింది స్థాయి కులానికి చెందిన హోం గార్డు పై దాడినీ కొంతమంది నాయకులు తీవ్రంగా ఖండించారు. కర్రీ మహేష్ పై ఎస్సీ అట్రాసిటీ యాక్టును నమోదు చేయాలని కొంతమంది దళిత నాయకులు డిమాండ్ చేశారు.

# శాఖమూరి కోటేశ్వరమ్మకు ఘన నివాళులర్పించిన ప్రముఖులు





**నందిగామ ఆగస్టు 25 (వార్త ప్రభ):**ప్రముఖ జర్నలిస్ట్ శాఖమూరి మల్లికార్జునరావు మాతృమూర్తి స్వర్గీయ శాఖమూరి కోటేశ్వరమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని ఆమెకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ హోం శాఖ మాత్యులు వసంత నాగేశ్వరరావు ఎంపిక మార్కెట్ చైర్మన్ కోగంటి బాబు,మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, దేవినేని వెంకటరమణ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ మండల అధ్యక్షులు ఏచూరి రాము,వీరంకి వీరస్వామిన్, నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,దేశం పార్టీ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు అమ్మినేని జ్వాలా ప్రసాద్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిరుమామిళ్ల సుబ్బారావు, ఏ వన్ శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్ శాఖమూరి స్వర్ణలత, శాఖమూరి వంశీధర్, కేడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నె కంటి జీవరత్నం, నర్వనేని మురళి, కొండలరావు, పట్టణ ప్రముఖ హోమియో వైద్యులు కాపా భాను ప్రసాద్, కాకతీయ అపోలో విద్యాసంస్థల అధిపతి కాపా రవీంద్రనాథ్, పట్టణ ప్రముఖులు వివిధ పార్టీల నాయకులతో పాటు జర్నలిస్ట్ సంఘ నాయకులు వీర్ల శ్రీరామ్ యాదవ్, మత్తె శ్రీకాంత్,విజయ్,మన్నే శ్రీనివాస్ రావు, సీనియర్ జర్నలిస్ట్ కన్నె కంటి సజ్జనరావు, నాగేశ్వరరావు, కాకాని వెంకటేశ్వరరావు, ఘంటా విజయ్ కుమార్, శిఖా సురేష్, షేక్ ఖాజా,ఘంటా వీరభద్రరావు, రాజేష్,సుభాష్ ఇతర జర్నలిస్ట్ నాయకులు తదితరులు పాల్గొని కోటేశ్వరమ్మ చిత్ర పటానికి పూలతో ఘనంగా నివాళులర్పించారు

# కలెక్టర్ వద్దకు చేరిన నున్న ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వ్యవహారం

● ప్రధాన రోడ్డు డ్రైన్‌పై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ప్రమాదకరం ● మీ కోసం గ్రీవెన్స్‌లో అభ్యంతరం తెలిపిన పటమట బజార్ వాసులు ● దిమ్మ నిర్మాణం తర్వాత అనుమతిస్తూ పంచాయతీ తీర్మానంపై అనుమానాలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ రూరల్ మండలం నున్నల గ్రామ పంచాయతీ డ్రైన్‌పై విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటు వ్యవహారం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ లక్ష్మశ వద్దకు చేరింది. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా విద్యుత్‌శాఖ అధికారులు నున్నలోని ప్రధాన రహదారి డ్రైన్‌పై ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటునకు దిమ్మ నిర్మాణం చేపట్టడం, దానిని తొలగించేందుకు పంచాయతీ అధికారులు యత్నించగా, అందుకు కొందరు రాజకీయ నాయకులు అడ్డుకోవడం, తదనంతరం పరిణాలను స్థానికులు కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ దృష్టికి తీసుకువెళ్లారు. ఇప్పటికే ఒక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నప్పటికీ, లో ఓల్టేజీ సమస్య పేరుతో కొత్తగా మరొకటి ఏర్పాటు చేసేందుకు డ్రైన్‌పై దిమ్మ నిర్మాణం చేపట్టడం, స్థానికుల అభ్యంతరాలను అధికారులు పరిగణనలోకి తీసుకోకపోవడంపై నున్న పటమట బజార్ వాసులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం)లో సోమవారం ఫిర్యాదు చేశారు. కొత్తగా విద్యుత్‌శాఖ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ స్థానికులు గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావుకు ఫిర్యాదు చేసిన తర్వాత, గ్రామ పంచాయతీలో తీర్మానం చేసి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారంటూ స్థానికులు మీకోసంలో ఫిర్యాదు చేశారు. లో ఓల్టేజ్ సమస్య ఉన్న చోట ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏ ర్పాటు చేయాలని, అలాకానిపక్షంలో ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ లోడు సామర్థ్యాన్ని పెంచాలని కోరారు. గత నెల 19న, ఈ నెల రెండో తేదీన డ్రైన్‌పై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు అంశాన్ని ఎమ్మెల్యే వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లి, ప్రమాదకర ప్రదేశంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయవద్దని కోరామని స్థానికులు తెలిపారు. అప్పటికే గ్రామ పంచాయతీ అధికారులకు తెలియకుండా దిమ్మ నిర్మాణం చేపట్టగా, ఆ విషయం తెలియదని విద్యుత్‌శాఖ అధికారులు ఎమ్మెల్యేకు వివరణ ఇచ్చారన్నారు. ఈ పరిణామాల అనంతరం హఠాత్తుగా నున్న గ్రామ పంచాయతీలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి డ్రైన్‌పై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటునకు తీర్మానం చేయడం నిబంధనలను ఉల్లఘించినట్టేనని తెలిపారు. సర్పంచ్ కాటూరి సరళ అధ్యక్షతన జరిగిన సమావేశానికి కేవలం ఐదుగురు సభ్యులే హాజరయ్యారని, వారిలో కొందరికి ఎజెండాలో ఈ విషయం ఉన్నట్లు కూడా తెలియని గ్రీవెన్స్‌లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమంగా, అనుమతుల్లేకుండా నిర్మించిన దిమ్మ నిర్మాణంపై దానిపై ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటునకు నెల రోజుల తర్వాత అనుమతిస్తూ పంచాయతీ తీర్మానం చేయడం స్థానికంగా కలకలం సృష్టిస్తోందని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలంలో కోదండ రామాలయం వంటశాల ఉందని, ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తే ఆ వంటశాలకు కూడా ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో దీనిపై సమగ్రంగా విచారణ జరిపి స్థానికులకు ప్రమాదకరంగా ఉండే డ్రైన్‌పై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటును నిలువరించాలని స్థానికులు కోరారు. దీనిపై స్పందించిన కలెక్టరేట్ అధికారులు సమస్యను తక్షణమే పరిష్కరించాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు.

# అర్జీలు పరిష్కరించడంపై అధికారులకు అవగాహన కలిగించిన జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మీకోసం కార్యక్రమంలో ప్రజలు సమర్పించే అర్జీలను పరిష్కరించే విధానం, వాటిని ఆన్లైన్లో సమర్పించే ప్రక్రియపై జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సోమవారం పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు ఆన్లైన్ పోర్టల్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. మీకోసం కార్యక్రమం నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు ప్రత్యేకంగా స్క్రీన్ పై పిజిఆర్ఎస్ ఆన్లైన్ పోర్టల్ ను ప్రదర్శించి అర్జీదారునికి పరిష్కారం చూపిన అనంతరం ఆన్లైన్లో చేపట్టవలసిన ప్రక్రియను వివరించారు. ఒక వ్యక్తికి చెందిన అర్జీను పూర్తిగా పరిష్కరిస్తే ఆన్లైన్ పోర్టల్ లో అందుకు సంబంధించిన సిటిజన్ బెనిఫిటెడ్ అనే ఆప్షన్ ను ఎంచుకొని సమర్పించాలని, అలా కాకుండా అర్జీదారుని పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉంటే గనక సిటిజెన్ యెట్ టు బి బెనిఫిటెడ్ అనే ఆప్షన్ను ఎంచుకొని సమర్పించాల్సి ఉంటుందని వివరణాత్మకంగా స్క్రీన్ పై చూపారు. ఇలా చేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా ఉంటాయని, అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపటానికి అవకాశం ఉంటుందన్నారు. దీనిపై ప్రతి అధికారి అవగాహన కలిగి ఉండాలని, లోటుపాటులను సరిచేసుకొని తప్పులు పునరావృతం కాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డీఆర్వో కే చంద్రశేఖరరావు, కే ఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జడ్పీ సీఈఓ కన్నమనాయుడు, డీఎస్పీ జి శ్రీనివాసరావు, బందరు ఆర్డిఓ కే స్వాతి, పిజిఆర్ఎస్ కార్యక్రమ డిప్యూటీ తహసిల్దార్ బేగ్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తు.. యువత చిత్తు

● గంజాయి విక్రయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ● యువతే టార్గెట్‌గా నిషేధిత మత్తు పదార్థాల అమ్మకాలు సాగుతున్నాయి. ● సుజాతనగర్ శివారు ప్రాంతాలు వీటికి అడ్డాగా మారాయి. ● యథేచ్ఛగా లభిస్తున్న నిషేధిత మత్తు పదార్థాలు ● పెరుగుతున్న నేరాలు? ● పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నా నియంత్రించలేక పోతున్నారని విమర్శలు






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్,గంజాయి దీని గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఎందుకంటే, ఇదివరకు పట్టణాల్లో అక్కడక్కడ మాత్రమే దొరికే ఈ మత్తు పదార్థం. నేడు సుజాతనగర్ గ్రామాల్లోనూ విరివిగా లభిస్తోంది. దీంతో ఎంతోమంది యువత ఈ మత్తుకు బానిసై భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకుంటున్నారు. అక్రమార్జనకు అలవాటు పడ్డ కొందరు చిన్న ప్యాకెట్ల రూపంలో గంజాయి అమ్మేస్తు విక్రయిస్తున్నారు. ఇలా వివిధ రూపాల్లో గంజాయి యువత చెంతకు చేరుతూ వారిని పెడదారి పట్టిస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా నిత్యం వెలుగులోకి వస్తున్న గంజాయి కేసులే ఇందుకు నిదర్శనం. ప్రభుత్వం, అధికారులు, పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నా గంజాయి సరఫరాకు మాత్రం అడ్డుకట్ట వేయలేకపోతున్నారాని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి యువత గంజాయి మత్తులో పడి ఏం చేస్తున్నారు అర్థం కాని పరిస్థితి. మరి, ఈ గంజాయిని అడ్డుకునే మర్గాలే లేవా? ఈ మత్తుకు బానిస కావడానికి గల కారణాలేంటి? గంజాయి సరఫరాను అడ్డుకునేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలు ఏంటని సుజాతనగర్ ప్రజలు అంటున్నారు శివారు ప్రాంతాల్లో జోరుగా విక్రయాలు

**యథేచ్ఛగా లభిస్తున్న నిషేధిత మత్తు పదార్థాలు** పెరుగుతున్న నేరాలు గంజాయి విక్రయాలు ఆందోళన కలిగిస్తున్నాయి అని అంటున్నారు యువతే టార్గెట్‌గా నిషేధిత మత్తు పదార్థాల అమ్మకాలు సాగుతున్నాయని గ్రామాల్లోని శివారు ప్రాంతాలు వీటికి అండగా మారాయని . పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నా నియంత్రించలేకపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి దీంతో యువకుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

**గుప్పుమంటున్న గంజాయి.. పల్లెల్లో బానిసలవుతున్న యువత** గంజాయి మత్తు పల్లెలను కమ్మేస్తోంది. అభం శుభం తెలియని యువకులు మత్తుకు బానిసలవుతున్నారు. తమ బంగారు భవిష్యత్‌ను ఛిద్రం చేసుకుంటున్నారు. తక్కువ ధరతో ఎక్కువ మత్తు ఇవ్వడంతో యువత గంజాయి వైపునకు ఆకర్షితులవుతున్నారు పలువురు అంటున్నారు యవ్వన దశలోనే మత్తు పదార్థాలకు బానిసలుగా మారి జీవితాలు నాశనం చేసుకుంటూ సర్వం కోల్పోతున్నారు. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన గంజాయి మత్తు ఇప్పుడు పల్లెలకు విస్తరించి యువతకు సులువుగా లభిస్తుంది. గంజాయి మత్తు గ్రామాల్లోని యువతను పెడదారుల్లో పడేలా చేస్తుంది. దీంతో పచ్చని కుటుంబాల్లో చిచ్చు పెడుతూ రోడ్డున పడేలా చేస్తుంది.పట్టణాల కల్చర్ పల్లెకు చేరడంతో యువత మత్తును ఒక ఫ్యాషన్, ట్రెండ్‌గా బావిస్తున్నారు. భారీగా గంజాయి చేతులు మార్చుతూ సుజాతనగర్లో కొందరు చీకటి వ్యాపారాన్ని కొనగిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. అధికారులు ఎంత నిఘా పెట్టినా వారిని దాటుకొని వెళ్లి టార్గెట్స్ పూర్తి చేస్తూ యువతను మత్తుకు బానిసలను చేస్తూ పక్కదారి పట్టిస్తుండడం గమనార్హం. పోలీస్ యంత్రాంగం పటిష్టమైన నిఘా పెట్టినా ఏదో ఒక మూల గంజాయి సరఫరా చేస్తూనో.. లేదా గంజా సేవిస్తు పట్టుబడుతూ కేసుల పాలవుతున్నారు.

**వ్యసనాలకు బానిసలవుతూ..** ఎంతో బంగారు భవిష్యత్ కలిగిన యువకులు మాదక ద్రవ్యాల మత్తుకు ఆకర్శితులై కేసుల పాలవుతున్నారు. అంతేకాక వారి తల్లిదండ్రులను శోకసంద్రంలోకి నెడుతున్నారు. యువకులు మత్తులో జల్సాలు చేయడానికి తప్పటడుగులు వేస్తూ ఈ మధ్యకాలంలో తరచూ గొడవలు కొట్లాటలు నేర ప్రవృత్తి అలవరుచుకుంటున్నారు. సరదా కోసం అలవాటైన వ్యసనాలు కాస్త వారి జీవితాలను అంధకారంలోకి నెడుతున్నాయి సుజాతనగర్ గ్రామాల్లో యువత గంజాయి మత్తులో పడి కుటుంబాలకు రోడ్డున పడేస్తున్నారు.పలు గ్రామాల్లో ఇతర జిల్లాల నుంచి అక్రమార్కులు గంజాయిని తీసుకొచ్చి విక్రయిస్తున్నారు ఈ మధ్యకాలంలో పట్టుబడుతున్న కేసులు అద్దం పడుతున్నాయి. జిల్లా పోలీస్ బాస్ గంజాయి నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటూ నిఘా యంత్రాంగాన్ని ముమ్మరం చేస్తున్నా ఏదో ఒక మూలన తరుచూ గంజాయి సరఫరా చేస్తూ పట్టుబడడం గమనార్హం. అక్రమదారులపై కేసులు పెట్టినా మార్పు రాకపోవడంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుజాతనగర్లో మత్తు మహమ్మారితో రోజురోజుకూ యువత జీవితాలు అంధకారం అవుతున్నాయి. ఇప్పటికైనా , అధికారులు ప్రత్యేక నిఘాను ముమ్మరం చేసి మత్తు పదార్థాల కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి 5 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష

*15000 వేల రూపాయలు జరిమానా విధించిన పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి వి.భవాని*

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తపేట పోలీసు స్టేషన్ పరిదిలో ఓ వ్యక్తి కుటుంబంతో కలిసి జీవిస్తున్నట్లు, ఫిర్యాది భర్తతో మనస్పర్థల కారణంగా విడిగా ఉంటున్నట్లు, కూలిపనులు చేసుకుంటూ జీవిస్తున్నట్లు, అప్పుడప్పుడు భర్త ఇంటికి వచ్చి పిల్లలను చూసుకుంటున్నట్లు, ఈ క్రమంలో సెప్టెంబర్ 11.2023 తేదీన మధ్యాహ్నం గంట సమయంలో ఫిర్యాది కుమార్తె ఒక్కర్తే ఉన్న సమయంలో తండ్రి వచ్చి బాలికను టి.వి.చూదాం అని చెప్పి మంచం మీద బలవంతంగా పడుకోబెట్టి అసభ్యంగా ప్రవర్తంచడంతో బాలిక గట్టిగా అరుస్తూ అమ్మ కు చెపుతాను అని అనడంతో అక్కడ నుండి వెళ్లిపోయినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై కొత్త పేట పోలీసు కేసు నమోదు చేశారు. క్రైమ్ నెంబర్ 774/ 2023 యు/ఎస్ 354, 354(ఏ) 354 (బి) ఐ పి సి %ట% సెక్షన్ 8 ఆఫ్ పోక్సో యాక్టు గా కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించారు.అప్పటి కొత్త పేట మహిళా ఎస్.ఐ. ధన లక్ష్మి ప్రసన్న ధర్యాప్తు చేసి మరుసటి రోజే నిందితుడిని (35 సం) ను అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేయడం జరిగింది. అనంతరం చార్జ్ షీట్ ఫైల్ చేశారు విచారణ అనంతరం నిందితుడు (36 ) పై నేరం ఋజువైనందున సోమవారం తేదీన విజయవాడ పోక్సో కోర్టుజడ్జి శ్రీమతి వి.భవానీ గారు నిందితుడుకి 5 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 15000 వేల రూపాయలు జరిమాన విధించడం జరిగింది. బాధిత బాలికకు 50 వేల రూపాయల నష్టపరిహారం వచ్చేలా చూడాలని డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ ఆధారిటీ వారిని ఆదేశించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.రాజేశ్వర రావు, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ జగదీశ్వరరావు, కొత్త పేట ఇన్స్పెక్టర్ చిన్న కొండల రావు, మరియు, సి.ఎమ్.యస్. సిబ్బంది పర్యవేక్షణలో 5 మంది సాక్షులను విచారించడం జరిగింది.

## లక్కీ డిప్ లో పిఠాపురం సిహెచ్సి సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత



**పిఠాపురం, ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు జరిగిన ఆరోగ్య కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచి, లక్కీ డిప్ ద్వారా గెలుపొందిన వారికి నగదు బహుమతి, ప్రశంసా పత్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరసింహ నాయక్ సోమవారం అందజేశారు.

# మీకోసం అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి- జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మీకోసం అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డీఆర్వో కే చంద్రశేఖరరావు, కే ఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, డీఎస్పీ జి శ్రీనివాసరావు, బందరు ఆర్డిఓ కే స్వాతితో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన అర్జీల పట్ల నిర్లక్ష్యం వహించకుండా నిర్ణీత సమయానికి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మండల స్థాయిలో నిర్వహించే మీకోసం కార్యక్రమంలో అధికారులందరూ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వివిధ శాఖల్లో పెండింగ్ కోర్టు కేసుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచిస్తూ, అవసరమైన వాటికి సకాలంలో కౌంటర్ దాఖలు చేయాలని చెప్పారు. అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన డాక్యుమెంట్లను సంబంధిత ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయడంలో కొన్ని శాఖలు వెనుకబడి ఉన్నాయని వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు అక్టోబర్ రెండవ తేదీన రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు అందిస్తుందని, ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు పేర్లను ప్రతిపాదించాలని సూచించారు. ఇదే క్రమంలో స్వచ్ఛ పాఠశాలలు, అంగన్వాడీలు, ఆసుపత్రులు, బస్టాండ్లు, రైతు బజార్లు, వసతి గృహాలు, పరిశ్రమలు వంటి వాటికి మార్కులు కేటాయించి అవార్డులు ఇవ్వడం జరుగుతుందని, వాటిని కూడా ప్రతిపాదించాలని అధికారులకు సూచించారు. దీనికి జిల్లా పరిషత్ సీఈఓ కన్నమనాయుడు నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు.

**మీకోసం అర్జీలు** హర హర మహాదేవ డ్వాక్రా గ్రూప్ సభ్యులకు చెందిన 13 నెలల పొదుపు నిధులు రూ.5.33 లక్షలు బ్యాంకులో జమ చేయకుండా ఈవో తన సొంత ఖర్చులకు వినియోగించుకుందని, తిరిగి చెల్లించడం లేదని, ఆ నగదును తమకు ఇప్పించి న్యాయం చేయవలసిందిగా ఉయ్యూరు మండలం, ఉయ్యూరు నగర పంచాయతీ, ఏ జి కె నగర్ 11వ వార్డుకు చెందిన డ్వాక్రా మహిళలు అర్జీ సమర్పించారు. మచిలీపట్నం వైద్య కళాశాలలో ఉద్యోగం ఇప్పిస్తానని తన వద్ద నుంచి నగదు వసూలు చేసి ఒక వ్యక్తి మోసం చేశాడని, సదరు వ్యక్తి నుంచి తిరిగి ఆ డబ్బును ఇప్పించవలసిందిగా మచిలీపట్నంలోని ముస్తాఖాన్ పేటకు చెందిన శీలం వెంకటేష్ అర్జీ ఇచ్చారు. తాను రెండు ఎకరాలలో రొయ్యలు సాగు చేస్తున్నానని, ఇటీవల గ్రామంలోని కొంతమంది తాను లేని సమయంలో తన చెరువులోని రొయ్యలను వలవేసి తన పక్కనే ఉన్న వారి చెరువులో వేసుకున్నారని, దీనిపై తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని చిన్నాపురం యానాది కాలానికి చెందిన కొక్కిలిగడ్డ బాపనయ్య అర్జీ ద్వారా విన్నవించారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, ఆర్డబ్ల్యూఎస్ అధికారి నటరాజ్, సిపిఓ భీమరాజు, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి శివరాం ప్రసాద్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

# 9 మంది లాయర్లు 9 మంది కోర్టు అమీనాలు ఒకవైపు

● ఓ ఏసీపీ, నలుగురు సి ఐ లు, పదుల సంఖ్యలో ఎస్ ఐ లు, వందలాది మంది పోలీసులు ఇంకోవైపు ● సమస్యను రాజకీయ రంగు పులిమిన రాజకీయ నాయకులు మరోవైపు ● కురుక్షేత్రం యుద్ధం ఉద్రిక్తత పరిస్థితులు కళ్ళముందు కడకడినా ● ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమస్య పరిష్కారానికి విరామం ప్రకటించిన పోలీసులు ● హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకొన్న స్థానికులు, పోలీసులు





(యేమినేని వెంకట రమణ)



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భవానిపురం ఊర్మిళ నగర్ లోని కరెంటు ఆఫీస్ రోడ్డు పక్కన ఉన్న 42 ప్లాట్స్ యజమానులు, మరి కొందరు మధ్య స్థల వివాదం ముదిరి ముదిరి సోమవారం పతాక స్థాయికి చేరుకొంది. సుమారు 24 సంవత్సరాల క్రితం కొని ప్రభుత్వం నిబంధనలు ప్రకారం ఇళ్ల నిర్మాణం చేపట్టన వారు ఇటీవల ఇబ్బందులు ఎదురవ్వడం తమ స్థలంలో మరొకరు పాగా వేయాలని చూడ్డం ఆ స్థలాల యజమానులు తమ తమ ఆస్తులు కాపాడుకోడాని పోరుబాట పట్టడం తెలిసిందే. ఐతే రాజకీయ నాయకులు రంగప్రవేశం చేయడం తో ఈ సమస్యలు జఠిలంగా మారింది. పైగా ఎవ్వరిని తోచిన రీతిలో వారు తమ హక్కులు కోసం కోర్టు గుమ్మం ఎక్కారు. సోమవారం 42 ప్లాట్స్ యజమానుల ప్రత్యర్థులు కోర్టులో తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని అక్కడ కట్టడాలు స్వాధీనం చేసుకొనే క్రమంలో కోర్టు వారి అదేశాలు మేరకు 9 మంది అమీనాలు,9 మంది లాయర్లు తో ప్లాట్స్ వద్దకు రాగా ప్రత్యర్థులు అడ్డగించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో వెస్ట్ డివిజన్ పోలీసులు సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఐతే సుమారు మూడు గంటలు పాటుగా హై డ్రామా నడిచింది. నగరానికి చెందిన రాజకీయ నాయకులు పాలకవర్గం, ప్రతిపక్ష వర్గాలు ఎవ్వరిని తోచిన రీతిలో వారు ఈ సమస్యని దత్తత తీసుకున్నారు. ఐతే 9 మంది అమీనాలు,9 మంది లాయర్లు ఓ వైపు,42 ప్లాట్స్ యజమానులు మరోవైపు, వెస్ట్ డివిజన్ ఏ సి పి దుర్గారావు, వన్ టౌన్ సి ఐ, కొత్తపేట సి ఐ, భవానిపురం సి ఐ, ఇబ్రహీంపట్నం సి ఐ, పదుల సంఖ్యలో ఎస్ ఐ లు,వందలాది మంది పోలీసులు మరోవైపు మోహరించారు. చివరకు పోలీసులు చొరవతో ఈ సమస్యలు పరిష్కరించదానికి ఓ మార్గం సుగమం ఐయ్యింది. ఎవ్వరైతే స్థలం స్వాధీనం చేసుకోడానికి వచ్చారో వారిని ఈ నెల 29 తేదీ వరకు అగాలని.....ఈ లోగా 42 ప్లాట్స్ యజమానులు కోర్టు ద్వారా తమకు రానున్న ఊరట పత్రాలను చూపించాలని ఏ సి పీ విజ్ఞప్తి చేయగా ఇరువర్గాల వారూ దానికి అంగీకారాన్ని తెలపడంతో సమస్య పరిష్కారానికి తాత్కాలిక వెసులుబాటు ఏర్పడింది. ఐతే దానికి ముందు వరకు అక్కడ పరిస్థితి ఏ క్షణమైనా పేలాడానికి సిద్ధంగా ఉన్న ఆటంబాంబు లా ఉంది. అన్ని గంటల పాటుగా హోరా హోరీగా మాటల యుద్ధం, తోపులాట ఏ క్షణం ఎలా మరితుందో అంటూ పోలీసులు సైతం గుండె గుప్పిట్లో పెట్టుకుని పరుగులు తీశారు. సమస్య తాత్కాలిక పరిష్కారం వల్ల ఎవ్వరి దారిన వారు వెళ్లడంతో అటు పోలీసులు ఇటు స్థానికులు ఊపిరి పీల్చుకొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో అక్రమాలకు అడ్డుకట్ట

● ప్రజాపంపిణీ వ్యవస్థలో పారదర్శకతకు ప్రాముఖ్యత ● ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్
● ఇబ్రహీంపట్నంలో స్మార్ట్ కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలను తావులేకుండా పారదర్శకతకు పెద్దపీట వేస్తూ, పేదలకు అన్ని అవసరాలకు ఉపయోగపడే విధంగా రైస్‌కార్డుల స్థానంలో క్యూఆర్ కోడ్ ఉండే స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు.ఇబ్రహీంపట్నంలోని ఫెర్రీ సచివాలయం వద్ద స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అత్యంత పగడ్బందీగా స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించిందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 5,87,135 స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నట్టు తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నం మండల పరిధిలో 15,300 స్మార్ట్ కార్డులను పంపిణీ చేసున్నట్లు వెల్లడించారు.వీటిని ఈ నెల 29 వరకు వృద్ధులు, దివ్యాంగులకు కార్డులను పంపిణీ చేస్తారని, సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి సాధారణ కార్డుదారులకు రేషన్ షాపుల వద్ద అందజేస్తారని వివరించారు. కార్డుదారులు బయో మెట్రిక్, ఓటిపి ద్వారా కార్డు పొందవచ్చని చెప్పారు.ప్రస్తుతం ఇవ్వనున్న స్మార్ట్ కార్డులు



బ్యాంకు డెబిట్ కార్డు (ఏటీఎం)ల తరహాలో ఉండనున్నాయి. పారదర్శకతతో రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు వీలుగా క్యూఆర్ కోడ్ ద్వారా డైనమిక్ కీ రిజిస్టర్‌తో వీటిని అనుసంధానం చేస్తారు. తద్వారా రేషన్ పంపిణీలో అక్రమాలను అరికట్టవచ్చు. వీటిని ఐడెంటిటీ కార్డుల కింద కూడా వినియోగించుకోవచ్చు.సిమ్, వైఫై, హాట్స్పాట్, బ్లూటూత్, టచ్ స్క్రీన్ వంటి ఆధునిక సదుపాయాలతో, ఆండ్రాయిడ్ సాంకేతికతతో పని చేస్తుంది. వేలిముద్ర పడకున్నా యంత్రంలో కెమెరా ద్వారా ఐరిస్ స్కాన్ చేయవచ్చు.తాజా పరిణామాలతో రేషన్ పంపిణీ వ్యవస్థ నూతన సాంకేతిక మార్పులతో అత్యంత పకడ్బందీగా మారనుందని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# మైలవరంలో ఎరువుల దుకాణాలలో తనిఖీలు



**మైలవరం:ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మైలవరం పట్టణంలోని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మనగ్రోమోర్ సెంటర్, చలవాది ఫర్టిలైజర్స్ మరియు కామధేను మెన్యూర్స డిపో ఎరువుల దుకాణాలలో స్థానిక తహశీల్దార్ అబ్దుల్ దరియా,మైలవరం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ సర్వేశ్వరరావు, మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ) యం. శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణి సోమవారం తనిఖీలు నిర్వహించారు.ఈ-పోస్ లో ఎరువుల నిల్వలు మరియు గోడౌన్లలో ఎరువుల నిల్వలలో తేడాను పరిశీలించారు.యూరియా మరియు ఇతర ఎరువులు ఎం ఆర్ పి ధరలకు మాత్రమే అమ్మాలని,ఎటువంటి బ్లాక్ మార్కెట్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెండవ దఫా ఎరువులు వేసే రైతులకు నానో యూరియా మరియు నానో డి ఏ పి మాత్రమే వాడేలా చూడాలని, వీటి వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని ఎరువుల దుకాణ యజమానులకు సూచించారు.ప్రతి ఎరువుల దుకాణంలో ధరల బోర్డులు తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు.ఏ రైతుకైనా 20 బస్తాల యూరియా అమితే ఆ రైతు వివరాలు సేకరించాలని, అలా అమ్మిన డీలర్ల పై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కమిషనర్ ఆదేశాలు ఉన్నప్పటికీ ఆ వివరాలు ఎక్కడా బయటకు రావడం లేదు.ఈ-పోస్ లో రైతులు తంబ్, గోడౌన్లలో ఎరువుల నిల్వలు కొంతమంది డీలర్లు ఎప్పటికప్పుడు నమోదు చేయడం లేదని సమాచారం. జిల్లా ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నప్పటికీ కొంతమంది డీలర్లు నిబంధనలు పాటించడం లేదని తెలిసింది.

# పొత్తు ధర్మాన్ని పాటిస్తూ పార్టీ బలోపేతానికి కృషి

*బిజెపి జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్*



**నందిగామ ఆగస్టు 25 (వార్తా ప్రభ):** బి ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వంలో పొత్తు ధర్మం పాటిస్తూనే భారతీయ జనతా పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని జిల్లా పార్టీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ కోరారు. సోమవారం స్థానిక కాకాని నగర్ లో భారతీయ జనతా పార్టీ ప్రాంతీయ నూతన కార్యాలయాన్ని శ్రీరామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ విధ్వంసకరమైన పాలనకు చరమగీతం పాడిన ప్రజలు ఎన్డీఏ కూటమికి నీరాజనం పలికారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మూడు పార్టీలు ఒకే ఎజెండాగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పొత్తు ధర్మాన్ని పాటిస్తూ నందిగామ మార్కెట్ చైర్మన్ ను భారతీయ జనతా పార్టీ కి చెందిన పిట్టల శ్రీదేవికి ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి పోరుగంటి నరసింహారావు, నూతన వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి,కేదార్నాథ్ శర్మ,తొర్లికొండ సీతారామయ్య, సుందర్రావు, కామేశ్వరరావు,గుప్తా, బాలకృష్ణ,రావుల రమేష్, బిజెపి సైదా,రమాదేవి, రోజా, బేగం, లక్ష్మి, జయశ్రీ తదితరుల కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం, జి.కొండూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి వినియోగదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.
-వార్తా ప్రభ ప్రతినిధి జి. కొండూరు

# ఘనంగా బీపీ మండల్ జయంతోత్సవం



**మార్కాపురం,ఆగస్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బీపీ మండల్ జయంతి వేడుకలను స్థానిక బిసి భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు రంగస్వామి గౌడ్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఆనాడు బీపీ మండల్ చేసిన కృషి ఓబీసీ రిజర్వేషన్ అమలులోకి వచ్చాయని గుర్తుచేసుకుని వారికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఇల్లూరి రంగస్వామి గౌడు, వంకేశ్వరం శ్రీనివాసరావు, కంచర్ల నాగార్జున గౌడ్, కొమురు వెంకటేశ్వర్లు గౌడ్, ఇల్లూరి పిచ్చయ్య గౌడు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నివారణపై అవగాహన పెంపొందించాలి..

## –పదకొండవ అదనపు జిల్లా జడ్జి సుబ్రహ్మణ్యం



**గుడివాడ,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవా సంస్థ వారి ఉత్తర్వుల ప్రకారం సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సును, బాల్య వివాహాల మీద మరియు పోక్సో చట్టం మీద, లైంగిక దాడుల మీద ది మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడివాడ ఛైర్మన్ శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు "అంకిత మహిళా మండలి" నందు నిర్వహించడం జరిగింది. బాల్య వివాహాలు చేయటం నేరమని, దాని వలన చిన్నారులకు ఆరోగ్య పరిస్థితులు దెబ్బతింటాయనీ, శారీరకంగా ఆడపిల్లలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, చట్టంలో దీనికి శిక్షలు ఉన్నాయని తెలిపారు. బాల్య వివాహాలు వలన ఆడపిల్లలు గర్భవతులు అయినప్పుడు వారికి శారీరక ఇబ్బందులు ఎదుర్కొని కొన్న సందర్భాలలో చనిపోయిన వారి సంఖ్య కూడా ఉందని తెలిపారు. కావున తల్లిదండ్రులు ఎవరూ బాల్య వివాహాలు చేయరాదని, అటువంటివి ఏమైనా జరుగుతున్నపుడు తప్పనిసరిగ ఐసిడిఎస్ అధికారులకు తెలియ జేయాలని ఛైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవాధికార కమిటి శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకిత మహిళా మండలి సభ్యులు, పానెల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని మట్టి విగ్రహాలు తయారిలో పూర్తిగా నిమగ్నమైన వీరవల్లి శాలివాహన కాలనీ వాసులు





**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** వినాయక చవిత ఉత్సవాలు ఘనంగా జరుపుకునేందుకు రాష్ట్రంలో పల్లె నుంచి పట్నం వరకు సిద్ధమవుతోంది...ప్రతి పండగ వెనకా ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉంటుంది ప్రకృతిలో మమేకమవుతూ నేల–నీరు, చెట్టు – పుట్ట తదితర ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాధించడం అనవాయితీగా వస్తోంది. ఇదే మన భారతీయ అసంస్కృతి గొప్పదనం. కాబట్టి వినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కనబెట్టి, పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యమిద్దామని ప్రభుత్వం స్వచ్ఛంధ సంస్థలు ఒక్కరూ పిలుపునిస్తున్నారు.. ప్రతియేటా మట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు ప్రజలు మగ్గుచూపడంతో వాటి ఆదరణ విపరీతంగా పెరిగింది. అటూ ప్రజలు ఇటూ గణేష్ ఉత్సవ కమీటిలు మట్టి వినాయకుడి విగ్రహాలు, ప్రతిమలు ఏర్పాటు చేసి పూజలు చేసేందుకు సిద్దమైయ్యారు.. మట్టి విగ్రహాలు మరింత ఆదరణ పెరగడంతో కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి శాలివాహనలు మట్టి విగ్రహాలు తయారిలో పూర్తిగా నిమగ్నమయ్యారు. వీరవల్లి శాలివాహన కాలనీ వాసులు ప్రతి రోజు రెండు నుంచి మూడు వందల మట్టి ప్రతిమలు తయారుచేస్తున్నారు. వీరు తయారుచేసిన మట్టి ప్రతిమలు హైదరాబాద్ , పుణే, రాజమండ్రి విశాఖపట్నం , ఒడిస్సాతో పాటు పలు ప్రాంతాలుకి చెందిన వ్యాపారస్తులు స్వచ్ఛంధ సంస్థలకు విక్రేయిస్తుంటామని తయారిదారులు యనిగంటి లక్ష్మీ, డి. కొండలరావు, కానుళ్ల శ్రీనివాసరావు , యర్రరాపు శివనాగేశ్వరరావు, కానూళ్ల కోట శ్రీనివాసరావు. చెబుతున్నారు. ప్రతి యేటా మట్టి వినాయకుడు ప్రతిమలకు డిమాండ్ పెరగడంతో చేతినిండా పని దొరకింది. స్థానికంగా చెరువులో సహజసిద్ధంగా దొరికే మట్టి సేకరించి చిన్న పెద్ద అనే సైజ్ లు వారిగా మట్టి ప్రతీమలు తయారుచేస్తున్నట్లు తెలిపారు. వీరవల్లి శాలివాహన సంఘం యూత్ రాజారపు చిట్టిబాబు, రాజారపు శిననాగేంద్ర, యనగంటి రాంగోపాల్, వల్లూరి అంజనేయులు, వల్లూరి స్వామి ,కానూళ్ల వెంకటేశ్వరరావు, కుంకినూళ్ల శ్రీనివాసరావు, సుంకర కోట శ్రీనివాసరావులు కలిసి భారీ మట్టి వినాయకుడి విగ్రహాన్ని స్వయంగా తయారు చేసి గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమైయ్యారు మట్టితో తయారుచేసి ప్రతిమలు నీటిలో తేలికగా కరుగుతాయి.దింతో నీటి కాలుష్యాన్ని అవకాశమే ఉండదు. రసాయనాలతో తయారుచేసే విగ్రహాలు నీటిలో కరిగేందుకు 45 రోజుల నుంచి ఏడాది వరకు సమయం పడుతోంది. రసాయనాలు వినియోగించి తయారుచేసిన విగ్రహాలు వల్లన మొదడు పై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. బ్రెయిన్ క్యాన్సర్ కి కారణమవుతాయి. విగ్రహాలు తయారి చోట గర్భిణులుంటే వారికి పుట్టబోయే బిడ్డల పై విష ప్రభావం చూపిస్తోంది. భారీ రంగురంగుల విగ్రహాల తయారీకి ప్లాస్టర్ జీప్సం వంటి రసాయన పదార్థాల, ఆయిల్ పెయింట్లతోని విష రసాయనాలైన లెడ్ , క్రోమియం , ఆర్సినిక్ లు వినియోగిస్తారు. వీటితో కిడ్నిలు, కాలేయం దెబ్బదినడమే కాకుండా దీర్ఘకాలిక వ్యాధులు ప్రబలేందుకు ఎక్కవ అవకాశాలుంటాయని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

# తేలప్రోలు శేఖర్ బాబు నిరుపేదలను అక్కున చేర్చుకోవడం అభినందనీయం

## -ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య......



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో కాజ్వే ప్రక్కన నూతనంగా నిర్మించిన తేలప్రోలు కాంప్లెక్స్ ను వారి కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సోమవారం ప్రారంభించారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి.4 కార్యక్రమ సభ నిర్వహించినారు. సభాధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెనుగంచిప్రోలు నివాసి తేలప్రోలు శేఖర్ బాబు లండన్ లో ఉద్యోగరీత్యా నివసిస్తూ పెనుగంచిప్రోలు గ్రామంలో తేలప్రోలు కాంప్లెక్స్ నిర్మాణం చేసినారని,చంద్రబాబు పిలుపు అందుకొని ఆయన ప్రవేశపెట్టిన పి.4 కార్యక్రమంలో భాగంగా 5 కుటుంబాలను తేలప్రోలు శేఖర్ బాబు దత్తత తీసుకోవటం అనేది చాలా అభినందనీయం అని అన్నారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని కూడా ప్రాధాన్యత నిస్తుందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శాంతి లక్ష్మి, ఎం పి డి ఓ జి. జిలు, ఎస్ ఐ. అర్జున్, సూర్య స్కూల్ కార్రెస్పాండెంట్ కవిత, డి సి చైర్మన్ ఏలూరు గోపాలరావు, మాజీ డిసి చైర్మన్ వేగినేటి గోపాలకృష్ణమూర్తి, సొసైటీ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి, మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వర రావు, తిరుపతి రావు,, జనసేన మండల పార్టీ అధ్యక్షులు తుణికిపాటి శివ, మాజీ సొసైటీ అధ్యక్షులు కొల్లా రఘురామయ్య, నీటి సంఘం అధ్యక్షులు యనమదల నరసింహారావు, నల్లమోలు వరప్రసాద్ ,నల్లపునేని కొండ, మాదినేని, వెంకట్రా వు, ముండ్ల పాటి, ప్రసాద్ మాస్టర్, షేక్ మహమ్మద్ అజార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తేలప్రోలు శేఖర్ బాబు, తల్లిదండ్రులు గోపాలరావు, భారతి లను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సన్మానం చేసినారు.

# మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

**రౌతులపూడి,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వ సహాయంతో ప్రతి ఏటా 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జరిగే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు ప్రభుత్వ, జిల్లా పరిషత్,ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పరీక్ష రాయుటకు అర్హులని రౌతులపూడి మండలం విద్యాశాఖాధికారి కచ్చూరి సతీష్ బాబు తెలిపారు.ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెలాఖరు లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పరీక్ష లో ఉత్తీర్ణత సాధించిన వారు, నాలుగేళ్లపాటు సంవత్సరానికి 12000 చొప్పున స్కాలర్షిప్ పొందుతారు.

# ప్రతిభ పురస్కారం అందుకున్న నంచర్ల తనుశ్రీ



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన నంచర్ల తనుశ్రీ కి ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాన్ని అందజేసింది. 2024-2025 సంవత్సర 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా శాఖ ప్రతిభా పురస్కారాలు అందజేసింది. మచిలీపట్నంలోని శ్రీ విరాట్ విశ్వకర్మ భవన్ లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బ్రహ్మశ్రీ చింతలూరు సత్యన్నారాయణ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాన్ని అందుకుంది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి పి వి జి రామారావు తదితర సంఘ పెద్దలు పాల్గొన్నారు. కాగా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ద్వారా ప్రతిభా పురస్కారాన్ని పొందిన విద్యార్థిని నంచర్ల తనుశ్రీని, వారి తల్లిదండ్రులు నంచర్ల శివ నాగ ప్రసాద్ హేమారాణి దంపతులకు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం , జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ( తాతయ్య) , మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య , శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ నూతలపాటి చెన్నకేశవరావు , సహకార సంఘ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ , మండల విశ్వబ్రాహ్మణ సంఘ నేతలు, మరియు తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం సిబ్బంది అభినందనలు తెలిపారు.

# గుడివాడ రూరల్ టిడిపి అధ్యక్షునిగా వాసే మురళి



**గుడివాడ,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ కోసం అహోరాత్రులు పనిచేసే వారికి పదవులు అవే వెదుక్కుంటు వస్తాయన్న మాటను నిజం చేస్తూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రూరల్ మండలాధ్యక్షునిగా వాసే మురళికి మళ్ళీ అవకాశం కల్పించడం పట్ల టిడిపి నాయకులు హర్షం ప్రకటిస్తున్నారు. మురళీ మరోసారి అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల ఏపి వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, పలువురు పార్టీ నేతలు ఆయన్ను అభినంది ంచారు. అదే విధంగా గుడివాడ రూరల్ మండల తెలుగు యువత అధ్యక్షునిగా బిళ్ళపాడు కు చెందిన కర్రె వెంకట గిరికి మరోసారి అవకాశం కల్పించారు. గిరిధర్ను పార్టీ నేతలు అభినందించారు.

# డిఎస్సీ లో ఆదిత్య విద్యార్థినికి రాష్ట్ర స్థాయి లో 3వ ర్యాంకు



**కాకినాడ,,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** డిఎస్సీ ఫలితాలలో కాకినాడ ఆదిత్య విద్యార్థినికి వి.సూర్యలక్ష్మి (ఎస్ జీటీ) విభాగంలో 94.56 మార్కులతో రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించి సాధించారు ఈ సందర్భంగా శిక్షణ సంస్థ డైరెక్టర్ గణేష్ సూర్య అభినందించారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన విద్యార్థిని ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి,సెక్రెటరీ ఎన్.దీపక్ రెడ్డి అభినందనలు తెలిపారు.

# చదువులోనే కాకుండ క్రీడలపై కూడ దృష్టి పెట్టాలి - డిఎస్పీ ధీరజ్ వినీల్






**గుడివాడ,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** ఎన్.టి.ఆర్ స్టేడియం క్రీడా ప్రణాళి కలో భాగంగా సోమవారం ఎన్.టి.ఆర్ స్టేడియం నందు నందమూరి తారక రామారావు మెమోరియల్ నియోజక వర్గస్థాయి గవర్నమెంట్ మరియు ప్రైవేటు స్కూల్స్ అండర్ -14 & అండర్ -16 అథ్లెటిక్స్ పోటీలను ముఖ్య అతిథి డిఎస్పీ వి. ధీరజ్ వినీల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ క్రీడాకారులను నుద్దేశించి మాట్లాడుతూ 42 సం॥ల చరిత్రకలిగిన ఎన్టీఆర్ స్టేడియం పిల్లలకు కావలసినట్లువంటి అన్ని రకాల క్రీడాంశాలలో శిక్షణ ఇస్తూ వారి లోని క్రీడా సైపుణ్యాన్ని పెంపొందించడం అభినందనీయమన్నారు. పిల్లలు అందరూ కూడా చదువులోనే కాకుండా క్రీడలలో కూడా దృష్టిపెట్టాలన్నారు. సచిన్ టెండూల్కర్, సైనా నెహ్వాల్ వంటివారు క్రీడలలో దిగ్గజాలుగా ఎదిగారనీ, మీరందరూ కూడా మంచి అథ్లెట్గా పేరు తెచ్చుకోవాలనీ డిఎస్పీ ఆకాంక్షించారు. సభాధ్యక్షులు ఎన్.టి.ఆర్ స్టేడయం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడాకారులను వెలికితీయడానికి సంవత్సరిక క్రీడాప్రణాళిక ప్రకారం 1984 నుండి అనేక రకమైన టోర్నమెంట్లు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగానే ఈ రోజు నందమూరి తారక రామారావు మెమోరియల్ నియోజక వర్గస్థాయి గవర్నమెంట్ మరియు ప్రైవేటు స్కూల్స్ అండర్ -14 & అండర్ -16 అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ముఖ్యంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎన్టీఆర్ స్టేడియం ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటి జాయింట్ సెక్రటరీ కిలారపు రంగప్రసాద్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు గుండిమెడ వెంకట రాఘవేంద్రరావు, అట్లూరి భవానీ ప్రసాద్, అట్లూరి శ్రీదేవి, పర్వతనేని ఆనంద్, పిన్నమనేని రామయ్య, జీవిత సభ్యులు లంకదాసరి ప్రసాదరావు, పిన్నమనేని సాంబశివరావు, స్కూల్ యస్.ఎ.పి.ఇ., పి.డి.లు, స్టేడియం సిబ్బంది & కోచ్స్ పాల్గొన్నారు. సోమవారం జరిగిన పోటీలలో 350 మంది క్రీడాకారులు పాల్గొనున్నారు.

# గుడివాడ -10వ వార్డులో స్మార్ట్ కార్డులు పంపిణి



**గుడివాడ,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** పట్టణంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు. స్థానిక 10వ వార్డులో టిడిపి వార్డు ఇంఛార్జి అబ్దుల్ మున్వర్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌకబియ్యం దుర్వినియోగం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సాంకేతికత వినియోగంతో స్మార్ట్ రేషన్ కార్డులు తయారు చేసినట్లు చెప్పారు. వీటిలో క్యూఆర్ కోడ్ పొందుపరిచారన్నారు. రేషన్ తీసుకోగానే కేంద్ర, జిల్లా కార్యాలయాలకు సమాచారం అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గడ్డం ప్రకాష్దాసు, షేక్ సర్కార్, మహ్మద్ రఫీ, జనసేన వార్డ్ ఇంచార్జ్ సుంకర వెంకట్ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఐదు (5) గ్రీవియన్స్ అప్లికేషన్స్ స్వీకరణ



**గుడివాడ,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** సోమవారం ఉదయం గుడివాడ పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం 5 గ్రీవియన్స్ అప్లికేషన్స్ వచ్చియున్నట్లు మున్సిపల్ కమీనషర్ ఎస్. మనోహర్ తెలియజేశారు. ఇందులో టిడ్కోకు సంబంధించి మూడు (3), ఆక్రమణకు సంబంధించి రెండు (2) ఉన్నాయనీ కమీషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ పి. శ్రీనివాసరావు, మునిసిపల్ ఇంజినీర్ ఎ.ఎస్.ఎన్ ప్రసాద్, మునిసిపల్ మేనేజర్ బి. నిర్మల కుమారి, అక్కౌంట్స్ ఆఫీసర్ జి.టి. నాయుడు, అసిస్టెంట్ సిటి ప్లానర్ వి. యేసుబాబు, సి.ఎమ్.ఎమ్. బసవేశ్వరరావు, వివిధ సెక్షన్లు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ తిరుపతమ్మ దేవస్థానం కు పలువురు దాతల విరాళాలు





**పెనుగంచిప్రోలు, ఆగష్టు 25 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కీ ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల మండలం మరియు గ్రామ వాస్తవ్యులు పోట్లపల్లి నాగిరెడ్డి, మల్లీశ్వరి దంపతులు, వారి కుమారులు గోపిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డిలతో కలిసి శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 22,500 రూపాయలు, వజ్రకిరీటము తయారు చేయు పథకమునకు 22,500 రూపాయలు విరాళంగా అకౌంట్ పే ద్వారా చెల్లించినారు. మరియు గుంటూరు పట్టణం కొత్తపేట వాస్తవ్యులు చిరుమామిళ్ల రవికుమార్, శ్రీ లక్ష్మీ దంపతులు శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 10,116 రూపాయలు విరాళంగా సమర్పించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బెజవాడ శ్రీనివాసరావు, పాలది వెంకటరమణ, ఆలయ ఇన్స్పెక్టర్ తుంగ శశికపూర్ పాల్గొన్నారు.వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదములు అందజేసినారు.

# అవకాశాలను వినియోగించుకుని ఉన్నతంగా ఎదగాలి..

**మచిలీపట్నం (గొడుగుపేట),ఆగష్టు 25 (వార్తాప్రభ) :** విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకుని ఉన్నతంగా ఎదగాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. పట్టణంలోని విశ్వకర్మ భవన్లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు ధవళేశ్వరపు ఉమా మహేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు చింతలూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పల్లేటికుర్తి శ్రీనుబాబు, పలువురు నాయకులు ప్రసంగించారు. ప్రతిభ గల పేద విద్యార్థులను ప్రోత్సహించడం బాధ్యతగా భావించాలన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 47 మందికి ఒకొక్కరికీ రూ.2 వేల నగదు, బంగారు పతకం, జ్ఞాపిక, ప్రశంసపత్రాలు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నాయకులు ముంతా వెంకటేశ్వరరావు, వరదా వెంకటేశ్వరరావు, వానపాముల ప్రసాద్, మండపాక ప్రకాష్, సారేపల్లి బ్రహ్మం లు పర్యవేక్షించారు.

# పీస్ కమిటీ సభ్యులతో సీ.ఐ హనీష్ సమావేశం



**గుడివాడ,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా ఎస్పీ శ్రీ ఆర్ గంగాధరరావు ఆదేశాల మేరకు గుడివాడ సబ్ డివిజన్ డిఎస్పీ వి ధీరజ్ వినీల్ సూచనల మేరకు గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జె.ఆర్.కె. హనీష్ ఆధ్వర్యంలో సోమవారం గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు హిందూ ముస్లిం క్రిస్టియన్ మూడు మతాల పెద్దలతో పీస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే వినాయక నవరాత్రి ల నందు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని సీ.ఐ. సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో మూడు మతాల పెద్దలు మరియు పీస్ కమిటీ సభ్యులు హాజరైనారు.

# పర్యావరణ పరిరక్షణ కాంక్షిస్తూ వినాయక మట్టి ప్రతిమలు పంపిణి..



**గుడివాడ,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ (ఏఎస్ఐ) వి. భాగ్యవతి సహకారంతో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మా వంతుగా వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఏలూరు రోడ్ లోని టైలరింగ్ స్ట్రీట్ లో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, గుడివాడ నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు వీర్ల వెంకటేశ్వరరావు, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, జాజుల మునీంద్ర, బత్తుల ప్రసాద్, కలిపిండి సతీష్ కుమార్, గంప శ్రీనివాస్, జాజుల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆం.ప్ర. గణేష్ ఉత్సవ సమితి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడిగా యక్కలి మణిదీప్



**గుడివాడ,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గుడివాడ వీ కే ఆర్ అండ్ వి ఎన్ బి ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి జనరల్ సెక్రెటరీ పాకాల త్రినాధ్ పాల్గొని పట్టణంలో నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలపై ఉత్సవ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ధార్మిక సామాజిక పర్యావరణ పరిరక్షణ చేస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరపాలని త్రినాధ్ సూచించారు. అనంతరం గణేష్ ఉత్సవ సమితి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడిగా యక్కలి మణిదీప్, జిల్లా కార్యవర్గ సభ్యునిగా జన్ను వీరబాబు లను నియమించినట్లు త్రినాధ్ తెలిపారు. ఈ సమావేశంలో కూరెళ్ళ శ్యాంసుందర్, మూడెడ్ల శ్రీధర్, ఇడుపులపాటి జగత్ కుమార్లు పాల్గొన్నారు.

# కుప్పంకు కృష్ణమ్మ పరుగులు..

● యువగళంలో రైతులకు లోకేష్ ఇచ్చిన హామీ నెరవేరింది... ● రాయలసీమ ద్రోహిగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచారు... ● రాయలసీమ ప్రాంత రైతులు చంద్రబాబుకు జైజైలు.. ● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్...



**అమరావతి,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** రాయలసీమలోని ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల దశాబ్దాల నాటి కలసహకారం అయిందని హంద్రీ నీవా ప్రాజెక్టు ద్వారా కుప్పం నుంచి కాలువకు కృష్ణానది జలాలు కుప్పం నియోజకవర్గం లోకి అడుగుపెడుతున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నలుగురు మంత్రుల వల్ల కానీ పనిని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు పూర్తి చేశారని 1987లో అన్న ఎన్టీఆర్ హంద్రీనీవా ప్రాజెక్టుకు శ్రీకారం చుడితే నేడు చంద్రబాబు నాయుడు సారథ్యంలో పూర్తయిందని ఆయన తెలిపారు భగీరథుడిలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 14 నెలల కాలంలోనే హంద్రీ నీవా కాలువను ఆధునికరించి 730 కిలోమీటర్లు దూరంలో రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో కృష్ణా జలాలను పారించి రైతాంగానికి సాగునీరు అందించి భరోసా కల్పించారన్నారు 2014- 2019 మధ్యకాలంలో హంద్రీ నీవా ప్రాజెక్టుకు చంద్రబాబు ప్రభుత్వం నాలుగు పాయింటు 102 కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు పూర్తి చేసిందని ఆయన తెలిపారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లో 3.870 కోట్ల రూపాయలు విడుదల చేసి ఫేస్ వన్ ఫేస్ టు కాలువ లైనింగ్ పనులను స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారే ప్రారంభించి అధికారులకు డెడ్లైన్ విధించి మరీ పనులను పూర్తి చేయించారని ఆయన తెలిపారు 2023 జనవరిలో నిర్వహించిన యువగళం పాదయాత్రలో నారా లోకేష్ కుప్పం ప్రజలకు హామీ ఇచ్చి నేడు ఇచ్చిన మాటను నిలుపుకున్నారని ఆయన తెలిపారు సుమారు ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే హంద్రీనీవా పనులు పూర్తి చేసి రాయలసీమ చరిత్రలో పోయే నాయకుడిలా అని చంద్రబాబు మాట నిలుపుకున్నారని ఆయన తెలిపారు జులై 17 న మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద నుంచి హంద్రీనీవాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నీటిని విడుదల చేశారని సరిగ్గా నలభై రోజుల్లో కుప్పంకు సాగునీరు అందించి అక్కడ పరమ సముద్రం వద్ద జల హారతి ఇవ్వనున్నారని ఆయన తెలిపారు వరదలు వస్తే శ్రీశైలం గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడమే తప్ప సీమ ప్రజలకు సాగునీరు అందించాలని గత ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి ఆలోచన లేదని ఆయన విమర్శించారు సరిగ్గా ఎన్నికలకు మూడు నెలల ముందు 2024 ఫిబ్రవరి 27వ తేదీన కుప్పం నియోజకవర్గం రాజుపేట వద్ద చిన్న ఇనుప గేటును ఎత్తిన జగన్ రెడ్డి అపరభగీరథుడిలా బిల్డప్ ఇచ్చారని ఆయన విమర్శించారు ఉదయం గేట్లెత్తితే సాయంత్రానికి నీళ్లు మొత్తం ఖాళీ అయ్యాయని అద్దెకు తెచ్చిన ఆ గేట్లను కాంట్రాక్ట్ సమస్త వాళ్లు ఎత్తుకు వెళ్లారని ఆయన విమర్శించారు రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే జగన్ రెడ్డి రాయలసీమ ప్రజలకు ఉపయోగపడే హంద్రీనీవా కోసం ఐదేళ్లు పాలనల్లో చేసింది శూన్యమని సొంత కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి దోచుకోవటమే తప్ప రైతులకు సాగునీరు అందించాలన్న ఆలోచన జగన్ రెడ్డికి చేయలేదని ఆయన విమర్శించారు 2014 -2019 లో జగన్ రెడ్డి హంద్రీ నీవా కోసం 515.78 కోట్లు మాత్రమే ఖర్చు చేసి కాంట్రాక్టర్లకు దోచి పెట్టారని ఆయన విమర్శించారు 2014-2019 మధ్య కాలంలో 12 వేల కోట్లు రాయలసీమ ప్రాజెక్టుల కోసం చంద్రబాబు ప్రభుత్వం ఖర్చు చేసిందని ఆయన తెలిపారు 2019 - 2024 మధ్యకాలంలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం ఐదేళ్లు బడ్జెట్ 12 లక్షల కోట్లలో 2వేల కోట్లు ఖర్చు చేయడానికి కూడా జగన్ రెడ్డి మనసు రాలేదని ఆయన విమర్శించారు కరువు తాండవించే ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించలేక రాయలసీమ ద్రోహిగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారైన ఆయన తీవ్రంగా విమర్శించారు ఫేజ్ వన్ కాలువ విస్తరణలో కాలువ సామర్థ్యం 2.200 క్యూసెక్కుల నుంచి 3.850 క్యూసెక్కులకు పెరిగిందని దీనితో 16 వేల క్యూసెక్కుల అదనపు నీరు రాయలసీమ ప్రాంతానికి అందుతుందని ఆయన తెలిపారు రాష్ట్రములో 14 నెలల కూటమి పాలనలో ఫేజ్ వన్ లో 118 వేల ఎకరాలకు పేజ్ 2 లో 404.500 అని ఎకరాలకు సాగునీరు అందుతుందని నవ్యాంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పట్టుదలతో హంద్రీనీవా పనులు చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు మరొకసారి ముఖ్యమంత్రి అయ్యాకే నీటిని విడుదల చేస్తున్నారని ఆయన తెలిపారు దానితో రాయలసీమ ప్రాంత ప్రజలంతా రైతాంగమంతా చంద్రబాబుకు జై జైలు పలుకుతున్నారని పాతర్లరమేష్ తెలిపారు

# బీసీ ఐక్యవేదిక "భేరి" ఆధ్వర్యంలో ఘనంగా బీపీ మండల్ జయంతోత్సవాలు

-ఆత్మీయ అతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య





**హైదరాబాద్,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** బిందేశ్వర్ ప్రసాద్ మండల్ వారోత్సవాలు తేదీ 7 ఆగస్టు నుండి 25 ఆగస్టు వరకు జయంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో జరుపుకొనడం విశేషమైన కార్యక్రమం.అందులో భాగంగా ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 42 శాతం బీసీలకు రిజర్వేషన్ గురించి ధర్నా కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమంతో పాటు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి ఉత్సవాల సందర్భం పురస్కరించుకొని ఆర్ కృష్ణయ్య బీపీ మండల్ చిత్రపటానికి పూలదండలతో పూలతో సత్కరించి, మండల్ ఆశయాలను సాధిద్దాం అని ప్రజానీకానికి పిలుపునివ్వడం జరిగింది. ముఖ్యంగా స్వాతంత్రం సిద్ధించిన తర్వాత గత 70 సంవత్సరాలలో బీసీలకు అన్ని విధాల అన్యాయం జరిగింది రాజకీయ సామాజిక ఆర్థిక విద్య వైద్యం మిగతా రంగాల్లో కూడా బీసీలకు రిజర్వేషన్ లేనందున అన్యాయానికి గురి అవుతూనే ఉన్నారు. బీపీ మండల్ గారి 40 సిఫార్సులను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరచాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేయడం జరిగింది. తెలంగాణ బిసి ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ పోరాడితేనే తప్ప మనకు ఎట్టి పరిస్థితుల్లో న్యాయం జరగదని, అడుక్కుంటే మనకు అధికారం రాదని అధికారమే అంతిమ లక్ష్యమని అధికారం కోసమే మనం బీసీ లందరూ కులాలు , సంఘాలు మరియు చైతన్యవంతులైన ప్రజాప్రతినిధులు, పెద్దలు, అభిమానులు ఏకమై పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ కృష్ణమోహన్, బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు అందెల సత్యనారాయణ యాదవ్, యువ నాయకుడు కార్యదర్శి చిన్న శ్రీశైలం యాదవ్, అభిమానులు బీసీ కార్యకర్తలు, పెద్దలు ధర్నాలు కూర్చున్న పెద్దలు భారీ ఎత్తున బీసీలందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# కనీస పెన్షన్ రూ. 9వేలు ఇవ్వాలి

-నినదించిన పెన్షనర్లు



**విజయవాడ, ఆగష్టు 25 (వార్తాప్రభ) :** ఆల్ ఇండియా కో-ఆర్డినేషన్ కమిటీ, ఏపి ఆర్ పి ఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విజయవాడ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం 10 గంటల నుండి జరిగిన ధర్నా కార్యక్రమంలో పెద్దఎత్తున వివిధ రంగాలకు చెందిన పెన్షనర్లు పాల్గొన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చి, నిరసన తెలియచేశారు. ధర్నాని ఉద్దేశించి రాష్ట్ర కమిటీ గౌరవాధ్యక్షులు శ్రీ అజయకుమార్ మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాలుగా పెన్షనర్లు తమ డిమాండ్ల సాధన కోసం అనేక విధాలుగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కార్మికులకు, పెన్షనర్లుకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలతో కార్పొరేట్లకు ప్రజల సొమ్మును దోచిపెడుతోందన్నారు. పెన్షనర్ల, కార్మికుల సొమ్ము 10లక్షల కోట్ల నిధి వున్నా, కనీస పెన్షన్ పెంచకుండా నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తపరిచారు. కనుక రూ.1000ల కనీస పెన్షన్ ను రూ.9000 లకు పెంచి, కరువు భత్యంతో కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్.అమరయ్య శాస్త్రి మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ కు విరుద్ధంగా హయ్యర్ పెన్షన్ అమలు విధానాన్ని విస్మరించి దామాషా పద్ధతి పేరుతో 30 శాతం తక్కువగా ఇస్తూ కేంద్రం మోసం చేస్తున్నదని విమర్శించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు వ్యతిరేకంగా ఇటీవల చేసిన పెన్షన్ అమెండ్ మెంట్ యాక్ట్ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ ధర్నానుద్దేశించి కృష్ణా జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసరావు, బీడీఆర్ రెడ్డి, మెడికల్ రిప్స్ నాయకులు రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా పీఎఫ్ కార్యాలయం ద్వారా ప్రధాని మోడీకి, కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ మాన్సుక్ మాండావియా, సెంట్రల్ పీఎఫ్ కమిషనర్ కు వినతిపత్రాలు పంపారు. అనంతరం ఆర్టిసి, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మిషా ద్వారా వినతిపత్రం పంపారు.

# నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన శాసనసభ్యులు



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 25 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలోని వ్యవసాయ సొసైటీ భవనం ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కొత్త పథకాలను తీసుకొచ్చి అమలు చేస్తున్నామని తెలిపారు. "దీపం" పథకం, "తల్లికి వందనం", "స్త్రీ శక్తి", "అన్నదాత సుఖీభవ" వంటి పథకాల ద్వారా మహిళలు, రైతులు, పేద కుటుంబాలందరికీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు.ఇప్పుడు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు ద్వారా మరింత పారదర్శకతతో, వేగవంతంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారుల దాకా చేరుతాయని పేర్కొన్నారు. ఆర్థికంగా ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ, అభివృద్ధి సంక్షేమమే మా ధ్యేయం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య , సొసైటీ చైర్మన్ కర్ల వెంకటనారాయణ , నీటి సంఘం అధ్యక్షులు కార్ల నాగేశ్వరరావు , యనమదల నరసింహారావు , సొసైటీ సభ్యులు కనపర్తి శ్రీనివాసరావు మరియు కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణేశులనే పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం




**కృత్తివెన్ను,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ప్రధాన సోమవారం ఉపాధ్యాయుడు టి వి ప్రసాదు,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో లో ఎకో ఫ్రెండ్లీ వినాయకులను పిల్లలు అద్భుతంగా తయారు చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడు కోవలసిన అవసరం ఎంతైనా ఉందని,కాబట్టి మట్టి గణేశులనే పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదం తో అందరూ ఈ వినాయకచవితి పండుగను ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకోవాలని వారు కోరారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్ యేసు బాబు మురళీ కృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

# మైలవరంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**మైలవరం,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** మైలవరం మండల కేంద్రంలో కూటమి నాయకులు గ్రామ సచివాలయ సిబ్బంది కలిసి సోమవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశా రు.స్మార్ట్ రేషన్ కార్డులతో రేషన్ బియ్యం స్మగ్లింగ్ చేసే వాళ్లకు అడ్డుకట్టు పడుతుందని కూటమి నాయకులు అన్నారు. పేదలకు సులువుగా సరుకులు పంపిణీ చేయడం కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ సరికొత్త విధానం వల్ల పేదలు ఇబ్బంది ఉండదన్నారు.ఏటీఎం కార్డు తరహాలో అధునాతన స్మార్ట్ రేషన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 25 నుంచి రేషన్ వినియోగదారులు అందరికీ గ్రామ సచివాలయా ల సిబ్బంది ద్వారా స్మార్ట్ రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మైలవరం మండల వ్యాప్తంగా 44 రేషన్ షాపుల కు సంబంధించి మొత్తం 22,192 మంది వినియోగదారులకు స్మార్ట్ కార్డులు అందజేయ నున్నట్లువెల్లడించారు.క్యూఆర్ కోడ్ ఇతర సాంకేతికత అంశాలతో ప్రభుత్వం స్మార్ట్ కార్డులు తయారు చేసి అందజేయడం పట్ల వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కూటమి నాయకులు, తెలుగుయువత, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# మునిపెడలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మాజీ నీటి సంఘం అధ్యక్షులు దాసరి ఆదినారాయణ



**కృత్తివెన్ను,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండల పరిధిలోని మునిపెడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం పెడన శాసనసభ్యు లు ఆదేశాల మేరకు కూటమి నాయకులు స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా మాజీ నీటి సంఘం అధ్యక్షుడు ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఆధునిక సాంకేతికతతో స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తుందని దీని ద్వారా రేషన్ కార్డ్ సరఫరా పారదర్శంగా జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు

# కుంటముక్కల లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి



**జి.కొండూరు,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని కుంటముక్కల గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సోమ వారం వినియోగదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ సూచన మేరకు స్మార్ట్ రేషన్ కార్డులను కార్డు యజమానులకు అందజేశామన్నారు. సాంకేతికత వినియోగంతో స్మార్ట్ రేషన్ కార్డులు రూపొందించబడ్డాయనీ,ఈ కార్డులలో QR కోడ్ ను కూడా చేర్చడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లంక రామకృష్ణ వరప్రసాద్, కుంటముక్కల ది. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) సుఖవాసి శ్రీహరి ,సర్పంచ్ వంగూరి కుమారి కెనడి ,ఎంపిటిసి సందీపాము జయలక్ష్మి, లింగాల జోజి ,డీలర్ జమలయ్య సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలకు ఆంక్షలు విధించవద్దు

-విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు



**పిఠాపురం,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** గణేష్ ఉత్సవాలకు ప్రభుత్వం ఆంక్షలు విధించవద్దని, విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డి.వెంకటేశ్వరరావు అన్నారు.సోమవారం పట్టణంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని లక్షల మందికి జీవనాధారమైన గణేష్ ఉత్సవాలని వైభవంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, హిందువులంతా భక్తితో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. సినిమా పాటలు, అశ్లీల నృత్యాలు, వికృత రూపాలతో గణేష్ విగ్రహాలు లేకుండా ఛత్రపతి శివాజీ, బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తితో కులాలకు, ప్రాంతాలకు అతీతంగా ఐకమత్యంగా ఈ ఉత్సవాలను నిర్వహించుకోవాలని తెలిపారు. స్వాతంత్రోద్యమ సమయంలో భారతీయులను ఏకం చేయడానికి బాలగంగాధర్ తిలక్ మొట్టమొదట సారిగా పూణేలో బహిరంగ గణేష్ ఉత్సవాలు మొదలుపెట్టారని తెలియజేశారు. ఛత్రపతి శివాజీ వినాయక చవితి (గణేష్ చతుర్థి) స్వరాజ్ హిందూ స్థాపన కోసం ఆయన తన పాలనలో తన ప్రజలలో ఐక్యత, సంస్కృతిని పెంపొందించడానికి ఈ పండుగను బహిరంగంగా జరుపుకునేలా ప్రారంభించారని తెలిపారు. మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షిద్దామన్నారు. మండపాలలో సినిమా హీరోలు, సినిమా పేర్లను అనుకరించి తయారు చేయబడిన విగ్రహాలను పెట్టవద్దని, గణపతి మండపాలలో ఉదయం, సాయంకాలం ధూప, దీప, నైవేదలతో పూజలు జరిగేటట్లు చూడాలన్నారు. సామూహిక భజనలు, విష్ణు, లలిత సహస్రనామ పారాయణాలు నిరంతరం జరిపే విధంగా వినాయక చవితి మండపం ఏర్పాటు చేసే సభ్యులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి రోజు భక్తిని పెంచే విధంగా హరికథ, ధార్మికమైన ఉపన్యాసాలను కాని ఏర్పాటు చేయాలన్నారు. భక్తి చిత్రాలను ప్రదర్శించి, భక్తులకు హైందవ సాంప్రదాయాలు తెలియజేయాలన్నారు. మహిళలచే సామూహిక కుంకుమార్చనలు పూజలు చేయించి, బాలబాలికలకు పద్యాలు, గేయాలు, శ్లోకాలపై పోటీలు నిర్వహించి బహుమతులివ్వాలన్నారు. గణేష్ మండపాలలో ఛత్రపతి శివాజీ ఫోటో, బాలగంగాధర్ తిలక్ ఫోటో ఏర్పాటు అయ్యేలా చూడాలని మండపం నిర్వాహకులకు సూచించారు. మద్యం సేవించి గణేష్ నిమజ్జన కార్యక్రమాలు చేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి మణికుమార్, నాగాభట్ల లక్ష్మణశర్మ, బూరి సురేంద్రదత్త, ఈశ్వరరావు, అరిగెల ప్రసాదరావు, చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ

**విజయవాడ (జి.కొండూరు),ఆగష్టు 25 (వార్తాప్రభ) :** వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడంలో ఎప్పుడూ ముందుండే ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ మరింత మెరుగైన సేవలను వినియోగదారులకు అందించే చర్యలలో భాగంగా వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 26 వ తేదీ మంగళవారం వినియోగదారులకు ఉచిత మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు విజయవాడ బందరోడ్డులోని పైలెట్ సర్వీస్ స్టేషన్ పెట్రోల్ బంక్ మేనేజర్ కె. వెంకటప్పయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. పెట్రోల్ బంక్ వద్ద సాయంత్రం 3 గంటలకు నుంచి ఉచితము గా మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షనలో భాగంగా గత 20 సంవత్సరాలుగా పైలెట్ సర్వీస్ స్టేషన్ పెట్రోల్ బంక్ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగకు ముందు రోజున వినాయక మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు.ఈ అవకాశాన్ని వినియోగదారులందరూ ఉపయోగించుకోవలసి నదిగా పెట్రోల్ బంక్ యజమాని యం.వి.వి. సత్యనారాయణ, నందకిషోర్ కోరారు.

# "పాడా"లో పీజీఆర్ఎస్ కు 53 అర్జీలు



**పిఠాపురం,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాడా పీడీ ఎ చైత్ర వర్షిణి పాల్గొని, పిఠాపురం పరిసర ప్రాంతాల ప్రజలు నుంచి వివిధ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 53 అర్జీలు అందాయన్నారు. ఇందులో రెవెన్యూ -19, మునిసిపాలిటీ-19, పిఆర్ - 4, ఇతరములు -11 వచ్చాయని ఆమె తెలిపారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయా లని అధికారులను ఆదేశించారు.అర్జీదార్లు వారి యొక్క అర్జీల నమోదు, వాటి యొక్క స్థితి,దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపా రు.ఈ కార్యక్రమంలో పాడా ఏపీడీ వసంత మాధవి, పిఠాపురం మున్సి పల్ కమీషనర్, తహశీల్దార్లు ,ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# కోనాయపాలెం సొసైటీ ప్రెసిడెంట్ గా వాసిరెడ్డి ప్రసాద్



**నందిగామ/చందర్లపాడు,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** చందర్లపాడు మండల పరిధిలోని కోనాయపాలెం గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ మరియు కూటమి నేతలతో కలిసి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ మేరకు నూతనంగా ఎన్నికాకబడిన గ్రామ సొసైటీ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శివరామకృష్ణ ప్రసాద్ ను సౌమ్య శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, నందిగామ మున్సిపల్ చైర్పర్సన్ మండల కృష్ణకుమారి,నందిగామ దేవినేని వెంకటరమణ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు పెద్ద ఎత్తున గ్రామస్తులు తెదేపా నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక అక్రమణకు గురి కాకుండా చర్యలు చేపట్టాలి





**కిర్లంపూడి,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** దివిలి గ్రామంలో సర్వే నెంబర్ ఒకటిలో స్మశాన వాటిక అక్రమణకు గురి కాకుండా చర్యలు చేపట్టాల ని జిల్లా యువజన సంఘాల కార్యదర్శి గేదెల శ్రీనివాస్ డిమాండు చేశారు. గ్రామంలో స్మశాన వాటిక, వీధులు సరిహద్దుల సర్వే కోరుతూ రూ.200 చలనా కట్టినా నేటికీ గ్రామంలో వీధులు సర్వే చేయలేదని వెంటనే స్మశాన వాటిక,వీధులు సర్వే చేసి అక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకొని బోర్డులు ఏర్పాటు చేయాలని ఈమేరకు జిల్లా కలెక్ట రును, జిల్లా యువజన సంఘాల కార్యదర్శి గేదెల శ్రీనివాస్ కోరారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# మల్లవల్లి గ్రామంలో అంతర్గత రోడ్ల అభివృద్ధిని అడ్డుకోకండి



**హనుమాన్ జంక్షన్,ఆగస్టు 25 (వార్తాప్రభ) :** దశాబ్దాలుగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న మల్లవల్లి గ్రామాన్ని అబివృద్ధిలో పథంలో నడిపించేందుకు నడుంబిగించిన యువ పారిశ్రామికవేత్తలకు వీలైతే సహకరించాలి కాని అభివృద్ధికి ఆటంకపరచరాదు.. పారిశ్రామికా భివృద్ధికి మౌలిక వసతులకై మనవంతు చేయూతనందిస్తే పారిశ్రామిక వృద్ధికి మరియు నిరుద్యోగ నివృత్తికి దోహదపడినట్లేనని గమనించి మౌలిక వసతుల కల్పనకై మన వంతు చూయూత నిద్దాం. ముందుకు రండి అంటూ అభివృద్ధి నిరోదకులను పలువురు గ్రామస్థులు నేడు ఒక ప్రకటనలో అభ్యర్థించారు. వివరాల్లోకి వెళితే... ఆరాధ్య బయోఫ్యూయల్స్ & విశ్వ శ్రీ ప్రోటీన్ ప్రైవేట్ లిమిటెడ్. మల్లవల్లి గ్రామం, బాపులపాడు మండలం, కృష్ణా జిల్లా వారు సంయుక్తంగా మల్లవల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న రహదారి అభివృద్ధి కార్యక్రమానికి రైతులు సంతకాలతో తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ... రైతులు గ్రామంలోని అంతర్గత రహదారుల ఏర్పాటుకు ఎలాంటి అభ్యంతరం లేకుండా ఈ అభివృద్ధి కార్యక్రమానికి లిఖిత పూర్వకంగా తమ అంగీకారాన్ని తెలిపారు. అయితే, కొందరు వ్యక్తులు ఈ అభివృద్ధి పనులపై అనవసర ఆటంకాలు సృష్టిస్తూ, రహదారి అభివృద్ధి పసులను అడ్డుకుంటున్నారు. ఈ విధమైన చర్యలు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయని ఆరాధ్య బయోఫ్యూయల్స్ & విశ్వశ్రీ సంస్థలు సంయుక్తంగా ఖండించాయి. రైతులు తమ సంతకాలతో అంగీకారం తెలిపిన వినతి పత్రాలు అధికారులకు విశ్వశ్రీ ప్రోటీన్స్ సంస్థ వారిచే డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో సమర్పించబడినాయి. అలాగే వీరవల్లి పోలీస్ స్టేషన్ లో అందజేశారు. సంబంధిత అధికారులు ఈ వ్యవహారంలో తగిన చర్యలు తీసుకొని, అభివృద్ధి పనులు నిరాటంకంగా కొనసాగించేలా చూడాలని విశ్వశ్రీ సంస్థ వ్యవస్థాపకులు ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేసారు.

# సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి - రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు,ఆగస్టు 25 (వార్తాప్రభ) :** రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ప్రజల నుండి అర్జీలను తీసుకొని సమస్యల ను సంబంధిత అధికారులకు అదేశించి అక్కడికక్కడే పరిష్కరిస్తున్న మంత్రివర్యులకు ప్రజల నుండి కృతజ్ఞతలు,హర్షాలు తెలియ పరుస్తున్నారు.మంత్రవర్యుల కు అందిన అర్జీల్లో ముఖ్యంగా పింఛన్లు, ఇళ్ళ స్థలాలు, పొలం పాస్ పుస్తకాలు, గతంలో నిర్మించిన ఇళ్లకు బిల్లులు,రెవెన్యూ, విద్యుత్, తదితర సనస్యలను కార్యకర్తలు మంత్రి దృష్టికి తీసుకొని రాగా,సంభదిత ప్రభుత్వ అధికారులకు సమస్యల గురించి ఫోన్లో వివరించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించిన మంత్రివర్యులు. వచ్చిన సమస్యలు మినిమం సమస్యలు 90 శాతం తక్షణమే పరిష్కరిస్తూ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక స్థానాన్ని పొందిన మంత్రివర్యులకు కార్యకర్తలు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేస్తున్నారు.కొన్ని కొన్ని సమస్యల పరిస్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని మరియు ఎప్పటి లోపు సమస్య పరిష్కరించేది తెలియజేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రికి కార్యకర్తలు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అంద చేస్తాం..

- రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు,ఆగస్టు 25 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో గత కొంతకాలంగా జరుగుతున్న అర్హులైన పింఛన్ దారుల జాబితా రీ వైద్య పరీక్షల్లో కొంతమంది పింఛన్లు కోల్పోవడం పై ఆందోళన చెందడంతో మంత్రివర్యులు నూజివీడు నియోజకవర్గ మండల అధికారులు, మరియు మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి. మాట్లాడుతూ పింఛన్ల,తొలగింపు,పునరుద్ధరణపై అధికారు లంతా పారదర్శకంగా పని చేయాలని అన్నారు. ఒక్కొక్క మండల అధికారులతో సమీక్షించి ఎంత మంది పింఛన్లు కోల్పోయారు,ఎంత మంది అర్హులు వారి జాబితా సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. వైద్యపరీక్షలు, వైద్య పత్రాలు మంజూరులో ఎటువంటి అవక తవకలు జరగకుండా పారదర్శకంగా పని చేయవలసి బాధ్యత అందరిపై ఉందని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి, పింఛన్లు అందేలా ప్రభుత్వ అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని చూసించారు. పింఛన్లు అందించడంలో ప్రజల నమ్మకాన్ని,విశ్వాసాన్ని కోల్పోకుండా అర్హులైన వారందరికీ అందేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.వచ్చేనెల 1వ తేదీ నాటికి అర్హులైన ప్రతి ఒక్కరికీ, పింఛన్లు అందేలా ప్రణాళికా బద్ధంగా పనిచ ేయాలని ఆదేశించిన మంత్రి.ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజక వర్గంలో చాట్రాయి, ముసునూరు, నూజివీడు రూరల్,మరియు ఆగిరిపల్లి మండల అభివృద్ధి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కంటింజెంట్ వర్కర్ చిరంజీవి ఆచూకీ లభ్యం

- చిరంజీవి ని కుటుంబ సభ్యులకు అప్పగించిన రెవిన్యూ,పోలీస్ అధికారుల బృందం
- ఐదు రోజులు టెన్షన్ కు తెర

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటింజెంట్ వర్కర్ గా పని చేస్తున్న చిరంజీవి ఆచూకీ ఎట్టకేలకు లభ్యమైయ్యింది. జి.కొండూరు పోలీసులు తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు ఎదుట సోమవారం రాత్రి హాజరు పరిచారు. చిరంజీవి ని ఎంక్వరీ చేసి అనంతరం ఆమెను కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు.





**జి.కొండూరు,ఆగస్టు 25 (వార్తాప్రభ) :** జి కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటింజెంట్ వర్కర్ గా పని చేస్తున్న మందా చిరంజీవి 2025 ఆగస్టు 21వ తేదీ గురువారం ఉదయం విధులు ముగించుకున్న తరువాత ఆమెకు ఇచ్చిన గౌరవ వేతనం విషయంలో మనస్థాపానికి గురై అదే రోజు ఉదయం కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలిపి అదృశ్యం అయ్యింది.అదే రోజు ఆమె బంధువుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు.ఆమె కుటుంబ సభ్యులు , బంధువులు ,స్థానికులు తదితరులు కలిసి స్థానిక ఆసుపత్రి ఎదుట మూడు రోజులు పాటు ఆందోళన చేపట్టి నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. పోలీసులు ఆమె కుటుంబ సభ్యులు కలసి ఆమె కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం తాను తెలంగాణ రాష్ట్రంలోని సత్తుపల్లి నియోజకవర్గంలో గల కల్లూరు మండలం వీఎం బంజర ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నానని తన బంధువులకు ఆమె సమాచారం తెలియజేసింది. దీంతో పోలీసులు బంధువులు జి.కొండూరు తీసుకొచ్చారు. చిరంజీవి వద్ద స్టేట్మెంట్ తీసుకొని పోలీసులు స్థానిక తాసిల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు ఎదుట వద్ద హాజరు పరిచారు.తన జీతభత్యాలు పెంపుదల విషయంలో వ్యత్యాసం ఉండటంతో తాను మనస్థాపాన్ని కిగురై వెళ్లిపోయినట్లు ఆమె తన స్టేట్మెంట్లో పేర్కొంది. దీంతో మిస్సింగ్ అయిన మంద చిరంజీవి కథ సుఖాంతమైంది. ఆమెను కుటుంబ సభ్యులకు రెవిన్యూ ,పోలీసులు సోమవారం అప్పగించారు.

# వినాయక చవితి వేడుకల్లో మట్టి వినాయక ప్రతిమనే వినియోగించండి

- వాతావరణం సమతుల్యతని కాపాడండి
- విజయవాడ పశ్చిమ తహాశీల్దార్ పిలుపు



**విజయవాడ పశ్చిమ,ఆగస్టు 25 (వార్తాప్రభ) :** వినాయక చవితి వేడుకల్లో మట్టి వినాయక ప్రతిమలనే వినియోగించాలని విజయవాడ పశ్చిమ తహశీల్దార్ షేక్ ఇంతియాజ్ పాషా పిలుపునిచ్చారు. తద్వారా వతావరణ సమతుల్యత కాపాడాలని ఆయన కోరారు. 2025 వినాయక చతుర్థి సందర్బంగా గణపతి మట్టి విగ్రహాలను ప్రభుత్వం తరపున మంగళవారం స్పాన్సర్ చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మట్టి ప్రతిమలు తయారీ విధానాన్ని సోమవారం అధికారులు పరిశీలించారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం లో ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీషా & జాయింట్ కలెక్టర్ అలేఖ్య & విజయవాడ సబ్ కలెక్టర్ కె.చైతన్య విజయవాడ పశ్చిమ తహశీల్దార్ ఇంతియాజ్ పాషా పాల్గొన్నారు. నేడు ఉదయం ప్రజలకు 9:00 గంటల నుండి మతి విగ్రహాలను పంపిణీ జరుగుతుందని ఆయన తెలిపారు

# తాత్కాలిక బయాలజీ సైన్స్ టీచర్ నియామకం

-హర్షం వ్యక్తం చేసిన నాగులవెల్లటూరు గ్రామస్తులు



**చేజర్ల,ఆగస్టు 25 (వార్తాప్రభ) :** నాగులవెల్లటూరు జడ్పీ హైస్కూల్లో బయాలజీ సైన్స్ టీచర్ లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి వెళ్లింది.ఈ సమస్యను పరిష్కరించేందుకు మంత్రి ఆదేశాల మేరకు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనలతో డిప్యూటీ డి.ఈ.ఓ ఎం.వి జానకిరామ్ ఎం.ఈ.ఓ డి.సి మస్తానయ్య తక్షణమే హైస్కూల్ను సందర్శించారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఎస్ఎంసి కమిటీ సభ్యులతో మాట్లాడిన అధికారులు సమస్యను వివరంగా తెలుసుకున్నారు.తాత్కాలికంగా బయాలజీ సైన్స్ టీచర్ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.దీంతో విద్యార్థులు ఉపశమనం పొందగా తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాగులవెల్లటూరు గ్రామ ప్రజలు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి తాళ్లూరి గిరినాయుడుకి అలాగే సోమశిల ప్రాజెక్ట్ చైర్మన్ వేలూరు కేశవ చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇంత వేగంగా చర్యలు తీసుకున్నందుకు ప్రజలు అభినందనలు తెలిపారు.

# బాబు షూరిటీ - ఇస్తానన్న పథకాలు ఎగ్గొట్టడం గ్యారంటీ...

## -బాబు షూరిటీ- మాట తప్పడం గ్యారంటీ..

**కృత్తివెన్ను ,ఆగస్టు 25 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం లక్ష్మి పురం రంగా సెంటర్ అంజనా థియేటర్ ఎదురు ఏర్పాటుచేసిన కృతివెన్ను మండలస్థాయి సమావేశం నిర్వహించి పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చెయ్యాలని, రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు కూడా టీడీపీ మరియు కూటమి ప్రభుత్వ మోసాలను స్కాన్ చేసి ప్రజలకు ఎలా వివరించాలి అనే అంశం పై నాయకులుకు,కార్యకర్తలకు అవగాహన సదస్సు కల్పించిన పెడన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉప్పాల రాము అన్నారు ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాలు చెప్తున్నా అబద్దాలు గురించి ప్రస్తావించారు గత ప్రభుత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని కూటమి ప్రభుత్వం వారి ఖాతాలోవేసుకున్నందున్నారు జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలు పేర్లు మార్చి ఆ సంక్షేమ పథకాలు ఆలోచనలు వారి నుంచి వచ్చాయని అబద్ధాలు చెబుతున్నారు అని రాష్ట్ర ప్రజలందరూ అది విని నవ్వుతున్నారు అన్నారు.. ఈ ఏడాది కాలంలో ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం ఇస్తామని చెప్పిన హామీలలో ఇవ్వకుండా ఎంత నష్టం జరిగిందనేది గ్రామ ప్రజలకు వివరించారు... అనంతరం బాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గం



వివిధ పప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు రైతులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# చేజెర్లలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**చేజెర్ల,ఆగస్టు 25 (వార్తాప్రభ) :** చేజర్లలో మండలంలో క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి సొసైటీ అధ్యక్షుడు భూదల వీర రాఘవరెడ్డి తహసీల్దారు బి.మురళి ఎంపీడీవో అమర్ ఆర్ఐ సతీష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ 10,827 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని సదరు కార్డులను ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందని మిగిలిన లబ్ధిదారులకు త్వరలోనే కార్డులు ఇస్తామని తెలిపారు.

# మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

**రౌతులపూడి,ఆగస్టు 25 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వ సహాయంతో ప్రతి ఏటా 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జరిగే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు ప్రభుత్వ, జిల్లా పరిషత్,ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పరీక్ష రాయుటకు అర్హులని రౌతులపూడి మండలం విద్యాశాఖధికారి కన్నూరి సతీష్ బాబు తెలిపారు.ఆశక్తి, అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెలాఖరు లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పరీక్ష లో ఉత్తీర్ణత సాధించిన వారు, నాలుగేళ్లపాటు సంవత్సరానికి 12000 చొప్పున స్కాలర్షిప్ పొందుతారు.

# అయ్యప్ప స్వామి వారి గుడి నిర్మాణానికి ఐదు లక్షల తొమ్మిది వేలరూపాయలు విరాళం

-అందించిన మండల వెంకట సత్యనారాయణ మూర్తి లక్ష్మీ రంగనాయకమ్మ దంపతులు



**హనుమాన్ జంక్షన్,ఆగస్టు 25 (వార్తాప్రభ) :** బాపులపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ శ్రీశైల మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ప్రాంగణం నందు నూతనముగా నిర్మాణం జరుపుకుంటున్న శ్రీ హరి హర సుత శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నిర్మాణానికి శ్రీ మండల వెంకట సత్యనారాయణ మూర్తి లక్ష్మీ రంగనాయకమ్మ దంపతులు 5,09000/,(ఐదు లక్షల తొమ్మిది వేలరూపాయలు) విరాళంగా అందించారు. వారిని వారి కుటుంబాలను శ్రీ అయ్యప్ప స్వామి వారు ఎల్లవేళలా రక్షిస్తూ ఉండాలని ఆలయ కమిటీ తరపున కోరుకుంటూ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

### తల్లికి వందనం పెండింగ్ దరఖాస్తులకు మంత్రి నారా లోకేశ్ ఆమోదం

**అమరావతి, ఆగస్టు 25 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్లో 'తల్లికి వందనం' పథకం అమలులో ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ పథకం కింద పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నింటినీ పరిష్కరిస్తూ, రూ. 325 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు త్వరలోనే ఆర్థిక సహాయం అందనుంది.

# జిల్లా స్థాయి గట్కా పోటీల్లో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు పతకాలు



**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 25 (వార్తాప్రభ) :** జిల్లాస్థాయి గట్కా ఆటల పోటీల్లో పశ్చిమ ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈనెల 24న విజయవాడ చిట్టూరి హై స్కూల్ లో ఈ పోటీలు జరిగాయి. ఎస్.కె.కరీష్మా (ఏడో తరగతి) బంగారు పతకం, పి.క్రాంతి కుమార్ (ఏడో తరగతి) వెండి పతకం, ఎం.గణేష్ (ఏడో తరగతి) కాంస్య పతకం, ఎ.అరవింద్ (తొమ్మిదో తరగతి) కాంస్య పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం.సంతోష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంకా ఎన్నో పతకాలు సాధించాలని కోరారు. చదువుతో పాటు ఆటపాటలు ఎంతో ముఖ్యమైనవని అన్నారు. విద్యార్థులను పీఈటీ రామశేఖర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# పదవి అంటే బాధ్యత అలంకారం కాదు



**కంకిపాడు,ఆగస్టు 25 (వార్తాప్రభ) :** పదవి అంటే అలంకారం కాదు బాధ్యతగా పనిచేసి పార్టీకి పేరు తెచ్చే విధంగా, ఓట్లు పెరిగేలాగా కృషి చేయాలని పెనమలూరు నియోజకవర్గం శాసనసభ్యులు బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని గొడవర్రు గ్రామంలో సోమవారం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మరియు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పాల్గొని అధ్యక్షుడుగా అన్నే శివరామ ప్రసాద్, మరియు సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, మాజీ జడ్పిటిసి సభ్యులు గొంది శివరామకృష్ణ, జనసేన నాయకులు పులికామేశ్వరరావు గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి యోగాసనా పోటీలకు ఎంపికైన ఆర్జీయూకేటీ నూజివీడు విద్యార్థులు



**నూజివీడు,ఆగస్టు 25 (వార్తాప్రభ) :** తాడేపల్లిగూడెంలోని, ప్రత్తిపాడు సరస్వతీ విద్యాలయంలో ఆగస్ట్ 21 నుంచి 24 వరకు జరిగిన యోగా పోటీలలో ఆర్జీయూకేటీ నూజివీడు విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. యోగాసనా భారత్ లో భాగంగా రాష్ట్రస్థాయిలో జరిగిన యోగా పోటీలలో మెత్తం ఐదు విభాగాలలో ప్రతిభ కనబర్చి మెడల్స్ సాధించారు. ఇందులో జూనియర్స్ విభాగంలో పీయూసీ ద్వితీయ సంవత్సర విద్యార్థిని కె. హరిత 'బ్యాక్ బెండ్' ఈవెంట్లో గోల్డ్ మెడల్, 'ట్విస్టింగ్' ఈవెంట్లో సిల్వర్ మెడల్ సాధించడం విశేషం. అలాగే సీనియర్స్ విభాగంలో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సర విద్యార్థి దీపక్ నాయుడు 'ట్విస్టింగ్' ఈవెంట్లో సిల్వర్ మెడల్, ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సర విద్యార్థి అభిషేక్ 'ట్రెడిషన'ల్ ఈవెంట్లో సిల్వర్ మెడల్ సాధించగా, ఇంజనీరింగ్ ఆఖరు సంవత్సర విద్యార్థి అశోక్' ఆర్టిస్టిక్ సోలో' ఈవెంట్లో బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 1వ తారీఖు వరకు విజయవాడలో జరగబోయే జాతీయస్థాయి యోగా పోటీలలో ఈ విద్యార్థులు పాల్గొననున్నారు. యోగాసనాలలో బహుమతులు సాధించి ఆర్జీయూకేటి ప్రతిష్టను ఇనుమడింప చేసిన విద్యార్థినీ విద్యార్థులను విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ మరియు నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య సంద్ర అమరేంద్ర కుమార్, పరిపాలనాధికారి డా. లక్ష్మణరావు, అకడమిక్ డీన్ డా. చిరంజీవి అభినందించారు. విద్యార్థుల్ని యోగాసనాలలో ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న ఆర్జీయూకేటీ ఒంగోలు క్యాంపస్ యోగా లెక్చరర్ పగడాల చంద్రశేఖర్ ను క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య సంద్ర అమరేంద్ర కుమార్ అభినందించారు.